www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 25- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 97 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వీసా లేకున్నా మలేషియా టూర్



న్యూఢిల్లీ, (నినాదం): భారతీయులు మరో రెండేళ్ల వరకూ వీసా లేకున్నా మలేషియాకు వెళ్లవచ్చు. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా తమ దేశంలో 30 రోజులు పర్యటించవచ్చని అక్కడి ప్రభుత్వం తెలిపింది. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వఅద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు పక్రియ ప్రారంభించింది. చైనా పౌరులకు కూడా వీసా మినహాయింపునిచ్చింది మలేషియా పర్యాటక రంగానికి భారత ప్రయానికులు చాలా కీలకం.

## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్



న్యూఢిల్లీ, (నినాదం): ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటి పోతోంది. కేంద్రప్రభుత్వం ధరలను నియంత్రిం చకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరిన గర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.



## పేర్ని నాని పిటిషన్‌పై హైకోర్టు అభ్యంతరం

అమరావతి: గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు.

2

## వైకాపా హయాంలో అక్రమ కేసులు లేవు

నందిగం అరెస్టయి 4నెలలైనా ఆధారాలు లేవు

వైకాపా నేత సజ్జల విమర్శలు



అమరావతి: అధికార పక్షం టీడీపీపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీని లేకుండా చేసేందుకు టీడీపీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తమ హయాంలో ఇలా వ్యవహరించలేదని అన్నారు. నాలుగేళ్ల తరువాత తాము అధికారంలోకి వస్తే అప్పుడు పార్టీ నేతలు తమ మాట వినకపోవచ్చని అన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ అక్రమ కేసుల్లో అరెస్టై 4 నెలలు అవుతోంది. ఆధారాలు లేకుండా ఆయనపై కేసులు పెట్టారు. ఈ రోజు టీడీపీ వ్యవహరించినట్లు మేము వ్యవహరించలేదు.

మా పాలనలో చట్టం తన పని తాను చేసుకుని వెళ్లింది. కోర్టుల్లో ఉన్న లొసుగులను ఉపయోగించి జైల్లో ఉంచుతున్నారు. జైల్లో మాజీ ఎంపీకి కనీస సదుపాయాలు కల్పించడం లేదు. వాటర్ బాటిల్ కూడా అనుమతించడం లేదు. డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి కుమారుడే ఫోన్ చేసి సురేష్‌ను ఎలా ఉంచాలో

➤ 2వ పేజిలో..

# మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

- వర్క్‌ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం
- గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు
- సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం



### గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం

అమరావతి,(నినాదం) :

గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు

గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నా రనీ.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందనీ, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

## కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

లోయలో పడ్డ ఆర్మీవాహనం

ఐదుగురు జవాన్ల మృతి



శ్రీనగర్,(నినాదం): జమ్మూకాశ్మీర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుం ది. 300 అడుగుల లోయలో ఆర్మీ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 5 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న జమ్మూకాశ్మీర్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్‌లో ఆర్మీ ట్రక్కు రోడ్డుపై వెళ్తుండగా హఠాత్తుగా అదుపు తప్పి 300 అడుగుల లోయలో పడిపోయినట్లుగా సమాచారం. ఘటనాస్థలిలో ఐదుగురు సైనికులు మరణించగా, పలువురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని బనోయికి ఆర్మీ వాహనం వెళ్తుండగా ఘరోవా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన మృతులకు ఇండియన్ ఆర్మీ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్‌లో సానుభూతిని తెలియజేసింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గాయపడిన సిబ్బందికి వైద్యసేవలు అందిస్తున్నామని ఆర్మీ తెలిపింది.

## జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

శ్రీకాకుళం: జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.





కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించు కుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్క రణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



## ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ: ఈవీఎంల భద్రతకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. వీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీలో డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

➤ 2వ పేజిలో..

# దైవ దర్శనానికి వెళ్తూ..

### చిన్న కొజ్జిరియా కూడలి వద్ద బోల్తా పడిన కారు...



- సంతోషం.. అంతలోనే విషాదం
- నేహా గుప్తా, లావణ్య, సోమేశ్వరరావు(ఫైల్)
- విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు
- ముగ్గురి మృతి.. మరో ముగ్గురికి గాయాలు
- డ్రైవర్ నిద్రమత్తే కారణం
- బాధితులంతా విశాఖపట్నం, భద్రాచలం వాసులే
- చిన్నకొజ్జిరియా కూడలి వద్ద ఘటన

కంచిలి, : తమ ఒక్కగానొక్క కుమార్తెకు పాట్నా ఐఐటీలో సీటు వచ్చింది. ఆ ఆనందంతో కుటుంబ సభ్యులంతా సోమవారం రాత్రి సంతోషంతో.. సంబరాలు చేసుకున్నారు. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే ఆ ఇంట విషాదం అలుముకుంది. దైవదర్శనం కోసం మంగళవారం ఉదయం కారులో ఒడిశాకు వారంతా బయలుదేరారు. మార్గమధ్యలో వారి కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కంచిలి మండలం చిన్న కొజ్జిరియా కూడలి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

విశాఖపట్నం జిల్లా సీతమ్మధారకు చెందిన ముత్తా వెంకట రంగ రాజేష్ గుప్తా కుమార్తె నేహా గుప్తా(18)కు పాట్నా ఐఐటీలో సీటు వచ్చింది. దీంతో రాజేష్‌తో పాటు భార్య లావణ్య(43), కుమార్తె నేహాగుప్తా, తల్లి సుబ్బలక్ష్మి, తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి చెందిన తోడల్లుడు కదిరిశెట్టి సోమేశ్వరరావు(49), మరదలు రాధిక సోమవారం రాత్రి బీచ్‌లో కేక్ కట్ చేసి..

➤ 2వ పేజిలో..

## సెకనుకు రెండు బిర్యానీలు...

### 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు



న్యూఢిల్లీ: అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి.

➤ 2వ పేజిలో..

## కేంద్రంలో వైసీపీ పాత్ర తటస్థమే

- ఎంపీ విజయసాయి రెడ్డి



అమరావతి : కేంద్రంలో ప్రస్తుతం వైసీపీ వైఖరి తటస్థంగా ఉందని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇండియా కూటమికి గాని, ఎన్డీయే కూటమికి సమాంతర దూరంలో ఉన్నామని వెల్లడించారు. ఈనెల 27న ఏపీ లో విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ తలపెట్టిన పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విశాఖలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. తాము మొదటి నుంచి

➤ 2వ పేజిలో..

# పేర్ని నాని పిటిషన్‌పై హైకోర్టు అభ్యంతరం

గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాలశాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు. పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కాగా.. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు. నోటీసులను పేర్నినాని చూడకపోవడంతో మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.

## దైవ దర్శనానికి వెళ్తూ..

సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఇంటికి చేరుకున్నారు. వీరంతా మొక్కు తీర్చుకునేందుకు ఒడిశా రాష్ట్రం జాజ్‌పూర్‌లోని తరిణి మాత దేవాలయానికి మంగళవారం వేకువజామున 5గంటల సమయంలో విశాఖపట్నం నుంచి కారులో బయలుదేరారు. ఉదయం 9 గంటల సమయంలో కంచిలి మండలం చిన్న కొజ్జిరియా సమీపంలోకి వచ్చే సరికి కారు డ్రైవింగ్ చేస్తున్న రాజేష్ కాస్త నిద్ర మత్తుకి గురయ్యాడు. దీంతో ఒక్కసారిగా కారు అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొని బోల్తా పడింది. కారు నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న వారందరూ కుదుపులకు గురై, తలలకు బలమైన గాయాలయ్యాయి. వీరంతా కారులో ఇరుక్కుపోయారు. స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని వారిని బయటకు తీశారు. ఘటనా స్థలంలోనే లావణ్య మృతి చెందింది. ఆమె కపాలం భాగం తెగి.. రోడ్డుపై పడింది. మిగిలిన క్షతగాత్రులను 108 వాహనం, హైవే అంబులెన్స్‌లో సోంపేట ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు. మార్గమధ్యలో నేహా గుప్తా, సోమేశ్వరరావు మృతి చెందారు. రాధిక పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను వెంటనే శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రాజేష్ గుప్తా, తల్లి సుబ్బలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి

## సెకనుకు రెండు బిర్యానీలు...

**న్యూఢిల్లీ,:** అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగఢ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33 లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామేశ్వరం ఆలయం వద్ద కలకలం

### బట్టలు మార్చుకునే గదిలో సీసీ కెమెరాలు

చెన్నై, డిసెంబర్ 24 (ఆర్ఎన్ఎ): తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది. మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత సమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## విజయవాడ కోర్టుకు తెలంగాణ,ఏపీ ప్రజాప్రతినిధులు

అమరావతి: తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 మంది నేతలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం కోర్టుకు నేతలు ఈరోజు హాజరయ్యారు. మొత్తం 21 మందిపై కేసు నమోదు అవగా.. వీరిలో ముగ్గురు మరణించారు. మిగిలిన వారిని తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలంటూ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్, అమర్నాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి కోర్టుకు హాజరయ్యారు. మరోవైపు విజయవాడ కోర్టు ఆవరణలో ఆంధ్ర తెలంగాణ నేతల కలయికతో సందడి నెలకొంది. ఒకప్పుడు అంతా తెలుగుదేశంలో ఉండి వేరే పార్టీలు మారిన తెలంగాణ నేతలు.. పాత మిత్రులతో ఆత్మీయ సంభాషణ జరిపారు.

## కేంద్రంలో వైసీపీ పాత్ర తటస్థమే

న్యూట్రల్‌గానే ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని అన్నారు. జమిలి ఎన్నికలు వస్తాయని వైసీపీ ముందునుంచే చెబుతుందని అన్నారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 15 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపించారు.వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందని అన్నారు. నాణ్యమైన విద్యుత్ , విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మద్యాన్ని అందజేస్తుందని విమర్శించారు.

# తాడేపల్లిలో స్వచ్ఛాంధ్ర కింద ట్రాక్టర్ల పంపిణీ

### చెత్తను వారసత్వంగా ఇచ్చిన జగన్: మంత్రి నిమ్మల

**తాడేపల్లిగూడెం:** చెత్తపై పన్ను వేసిన చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తాడేపల్లిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 1. 67 లక్షలు విలువగల మినీ ట్రాక్టర్లను పంచాయతీలకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో జగన్ సంపద కేంద్రాలను మూసివేసి రాష్టాన్ని 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌లో నిల్వ ఉన్న రూ. 2092 కోట్లను దారి మళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ రైతు వ్యతిరేక పాలనకు నిరసనగా రైతులకు అండగా అందరం కలసి పోరాడామని తెలిపారు. తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణమండపంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి 72 శాతం పూర్తి చేశామని గుర్తుచేశారు. రైతులకు హెక్టారుకు రూ. 25 వేలకు పెంచి అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రైతులకు అన్నిరకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# నా భార్యను శిక్షించండి... నా కుమారుడిని రక్షించండి

### సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అమరావతి,:** జిల్లాలో ఓ వ్యక్తి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. పెనుమూరు మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన మోహనా చారి (45) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు మోహనా చారి తీసిని సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది. తన ఆత్మహత్యకు కారణాలు అందులో వివరించాడు. తన భార్యను ట్రాప్ చేశారని.. ఆమెను కూడా శిక్షించాలి అంటూ వీడియోలో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతరం మోహనాచారి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన మోహనాచారికి భార్య, కుమారుడు ఉన్నాడు. అయితే తన భార్యను సచివాలయంకు చెందిన ఓ ఉద్యోగి ట్రాప్ చేశాడంటూ మోహనాచారి ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఆత్మహత్యకు గుంటీపల్లి సచివాలయంకు చెందిన ఉద్యోగి కారణం అంటూ బాధితుడు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. "నా భార్యను సచివాలయ ఉద్యోగి ట్రాప్ చేసి నాకు దూరం చేశాడు. వారిద్దరిని శిక్షించాలి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వినతి చేస్తూ" పలువురికి మోహనాచారి వీడియో కాల్ చేసి ఆపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. "ఆ ఉద్యోగితో పాటు నా భార్యను శిక్షించండి. నా 8 ఏళ్ల కుమారున్ని కాపాడండి" అంటూ వీడియో కాల్ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశాడు బాధితుడు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్న క్వారీలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. క్వారీలో దూకడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మోహనా చారి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు సెల్ఫీ సూసైడ్‌పై కేసు నమోదు చేశారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**బాలుడి అనుమానాస్పద మృతి**

మరోవైపు విశాఖలో పదమూడేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అరుష్ అమన్ (13) అనే బాలుడు బాత్రూంలో షూ లేస్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలుడి తల్లిదండ్రులు జార్ఖండ్‌లో ఉంటున్నారు. అయితే భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో అమన్ విశాఖలో తాత నివాసంలో ఉంటున్నాడు. ఈక్రమంలోనే బాలుడు ఆత్మహత్య చేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది. అయితే బాలుడు ఎక్కువగా మొబైల్‌లో వీడియో గేమ్స్ ఆడుతుంటాడని తాతా వినోద్ కుమార్ షా.. పోలీసులకు తెలిపాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

## వైకాపా హయాంలో

చెబుతున్నారు. ఇవన్నీ కూడా మౌనంగానే భరిస్తున్నాం.' వైసీపీని లేకుండా చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. 30 ఏళ్ళ క్రితం నక్సలైట్లును అరెస్ట్ చేసినట్లు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. వేధించడం అంటే ఎలా ఉండాలో మాకు నేర్పుతున్నారు. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజల కోసమే ఉపయోగించాలి. కూటమి ప్రభుత్వం కక్ష తీర్చుకోవడంలో కొత్త కొత్త పద్ధతులు ఉపయోగిస్తోంది. మా కంటే బలంగా కొట్టగలిగిన శక్తి వైసీపీకి ఉంది. నాలుగేళ్ళల్లో మేము అధికారంలోకి వస్తే మా వాళ్ళు చెప్పినా వినే పరిస్థితి ఉండదు' ఆయన అని అన్నారు.

# బైపాస్ రోడ్డు నిర్మాణంలో అలసత్వం

### గత ప్రభుత్వ విధానాలపై పెమ్మసాని ఆగ్రహం

అమరావతి: గత సిఎం జగన్మోహన్ రెడ్డి అపరిపక్వ విధానాలు, అమరావతి పై కక్ష పూరిత వైఖరి, అవగాహన లేమి, దూరదృష్టి లేకపోవడం వల్ల విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో మరింత జాప్యం జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు పనుల పురోగతిని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి మంగళవారం రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెం వద్ద ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. విజయవాడ బైపాస్ పనులకు సంబంధించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్ల కి అండర్ పాస్ మార్గాలు వేయాల్సి ఉండగా, రాజధాని అమరావతి మహా నగర నిర్మాణం జరుగుతున్నందున ప్రజా రవాణా సౌకర్యార్థం ప్రతి కిలోమీటర్ కు ఒక అండర్ పాస్ ఉండేలా 2014-19 మధ్యలో టిడిపి ప్రభుత్వం నేషనల్ హైవే నుంచి అనుమతులు పొందింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనుమతులను తుంగలో తొక్కి, పాత నిబంధనల మేరకే రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించమని అధికారులకు ఆదేశించింది. రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతున్నందున భవిష్యత్ లో జనాభా పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి కిలోమీటర్ కు ఒక అండర్ పాస్ ఉండేలా నేషనల్ హైవే అధికారులను ఒప్పించారని, జగన్ మోహన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరించారని మంత్రి అన్నారు. రోడ్డు నిర్మాణం ఏప్రిల్ కి పూర్తి కావాల్సి ఉండగా, జగన్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల మరో ఏడాదిన్నర వరకు ఈ నిర్మాణాలు ఆలస్యం కావడంతో పాటు అనుకున్న విధంగా రోడ్డు నిర్మాణం జరిగేందుకు అదనంగా రూ . 450 కోట్లు వ్యయం చేయాల్సి వస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ఇలా ఆలస్యం, ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతో రహదారి నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. రోడ్డు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇంకా ఇవ్వవలసిన పరిహారంతో పాటు చిన్న చిన్న సమస్యలను అధికారులు, ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్, ఎన్ హెచ్ పి డి పార్వతీశం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సి ఈ ప్రభాకర్, నవయుగ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రమేష్, మేనేజర్ రామకృష్ణ, ఆదాని సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీరామ్ మూర్తి, ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ కన్సల్టింగ్ టీం లీడర్ బసవేశ్వర రావు, రైతులు బెల్లంకొండ నరసింహారావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్ పాల్గొన్నారు.

# ప్రక్షాళన దిశగా ఏపీ ఫైబర్ నెట్

**అడ్డగోలు నియామకాల్లో 410మంది తొలగింపు**

**రామ్‌గోపాల్ వర్మకు చెల్లించిన రూ.1కోటి15లక్షల వాపస్‌కు నోటీస్**

**ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి**

అమరావతి::ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు ఉండటంతో కార్పొరేషన్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించే విధంగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామన్ని÷బైర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించటానికి నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. 2016-19 మధ్య 108 ఉద్యోగులతో నడిపామని.. 10 లక్షల కనెక్షన్లు అప్పట్లో ఉన్నాయని.. 2019-24 మధ్య వైసీపీ సమయంలో ఉద్యోగులను 1360కి పెంచారని.. అయినా సంస్థ బిజినెస్ పెరగలేదు, నష్టాలు వచ్చాయని ఆయన తెలిపారు. కనెక్షన్లు ఐదు లక్షలకు పడిపోయాయని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో వచ్చిన ఉద్యోగులు అందరూ ఎంపీ అవినాష్ రెడ్డి సహా మరికొందరు నేతల సిఫార్సుతో వచ్చారని.. అవసరం లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిపారని ఆయన విమర్శించారు. ఆఫర్ లెటర్, అపాయింట్‌మెంట్ కూడా లేకుండా ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు. లీగల్ సర్వీస్ కూడా మొత్తం పరిశీలించామని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల విషయంలో ఇబ్బంది లేదని.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉద్యోగులను మాత్రమే తొలగిస్తున్నామన్నారు. అడ్డగోలుగా తొలగించటం చేయటం లేదన్నారు. ఎగ్జిట్ ఫార్మాట్ ద్వారా ప్రొసీజర్ ద్వారా మాత్రమే ఉద్యోగుల తొలగింపు చేస్తున్నామన్నారు. 410 మంది ఉద్యోగులను ప్రొసీజర్ ప్రకారం మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఉద్యోగాలు ఇక్కడ ఉంటాయి తప్ప.. ఉద్యోగులు ఎక్కడో ఉంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షతో ఉద్యోగాలు తొలగించటం లేదన్నారు. ప్రొసీజర్ ప్రకారం నియామకాలు జరగటం లేదని.. 2 వేల కోట్లకు పైగా అప్పులు సంస్థకు ఉన్నాయని మండిపడ్డారు. ఉద్యోగం తొలగింపుకు గురైన వారు ఎక్కువ చేస్తే వారి నుంచి జీతాల రికవరీతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. జీతాలు ఇచ్చిన వారు ఎవరైనా వివరణ కోసం నోటీసు ఇస్తామన్నారు. మాజీ ఎండీ నుంచి రికవరీ చేయటానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో రాంగోపాల్ వర్మకు రూ.1కోటి15లక్షల రూపాయలు అక్రమంగా చెల్లించారని అన్నారు. రాంగోపాల్ వర్మ కు నోటీసులు ఇచ్చి డబ్బు చెల్లించేందుకు 15రోజులు సమయం ఇచ్చామన్నారు. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. మరో 200 మంది ఉద్యోగుల అపాయింట్‌మెంట్లను పరిశీలిస్తున్నామని.. 200 మంది ఉద్యోగులను మరికొద్దిరోజుల్లో తొలగింపునకు చర్యలు ఉంటాయన్నారు.

## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ,:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడిరచారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

### సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీస్, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డింగ్‌ను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధ నలు-1961లోని రూల్ 93(2)(ఎ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలు పాల్పడలేదని ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొం ది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరిం చామని వెల్లడిరచింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

## నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

### కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన

### ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి

భోపాల్ :ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెం బర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు.ఈప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లా ల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడిరచారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేం దుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది.ఈప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడిరచారు.ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరు వు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరు గుపడుతుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ కింద పన్నా ట్కెగర్ రిజర్వ్ లోని కెన్ నదిపై 77 వీరీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోవీరీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు. డ్యాంలో 2,853 మిలియన్ క్యూబిక్ వీరీటర్ల నీరు నిల్వ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపా రు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రధాని మోడీ సమక్షంలో మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి మంత్రి త్కెపాక్షిక అవగాహన ఒప్పందం జరిగింది. మార్చి 22, 2021న సంతకాలు చేసుకున్నారు.

## బ్కెక్‌ను ఢీకొట్టి 100 మీటర్లు ఈడ్చికెళ్లిన ట్రక్

### సోషల్ మీడియాలో వీడియో వైరల్

**లక్నో:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అతివేగంగా వెళ్తున్న ట్రక్కు ముందు వెళ్తున్న బ్కెక్‌ను బలంగా ఢీ కొట్టింది. అనంతరం 100 మీటర్ల వరకూ అలాగే ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇం దుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆగ్రా లోని వాటర్ వర్క్స్ రోడ్డులో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ఇద్దరు యువకులు బ్కెక్‌పై వెళ్తుండగా.. వెనుకనుంచి అతివేగంగా వస్తున్న ఓ ట్రక్కు వెనుక నుంచి బ్కెక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో ట్రక్కు ముందు భాగంలో బ్కెక్ తోపాటు ఆ ఇద్దరు యువకులు చిక్కుకుపోయారు. ఓ యువకుడి తల ట్రక్ ముందు ట్కెరుకు అడుగు దూరంలో ఉంది. ఆ ఇద్దరు యువకులు ప్రాణ భయంతో కాపాడండి అంటూ కేకలు వేస్తున్నా ట్రక్కు డ్కెవర్ అవేవీ పట్టిం చుకోకుండా వేగంగా వెళ్లసాగాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఈ తతంగాన్నంతా గమనించి ట్రక్కును ఓవర్‌టెక్ చేసి ఆపారు. వెంటనే పోలీ సులకు సమాచారం అందించారు. అనంతరం ఆ ఇద్దరు యువకులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు వచ్చే సరికి ఆ ట్రక్కు డ్కెవర్‌కు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

**స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హెూదా కోసం కేంద్రానికి వినతి**

**భక్తులకు దర్శనం, వసతి సౌకర్యాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు**

**కంచి పీఠం పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయింపు**

**ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు**

**తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు**

**వివరాలు వెల్లడిరచిన టీటీడీ ఈవో శ్యామలరావు**

తిరుమల : తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హెూదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేం దుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడిరచారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హెూటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన విరీడియాతో మాట్లాడారు.

# మారనున్న రిజర్వేషన్లు.. సందిగ్ధంలో ఆశావాహులు..?

- ప్రభుత్వ ప్రకటనతో డైలమా
- రిజర్వేషన్ల మార్పుతో ఆశలు అడియాశలు
- పదేళ్లు కొనసాగుతాయని పనుల్లో నిమగ్నం



**కోదాడ, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు మారనున్నాయి.ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆశావాహులు డైలమాలో పడిపోయారు.పదేళ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఆ రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకారం ఒక దఫా రిజర్వేషన్లు అమలైన నేపథ్యంలో మరో మారు అవే రిజర్వేషన్లు ఉండవచ్చని ఆశావాహులు ఆశించారు. ఈ మేరకు ఆశావాహులు వారు పోటీ చేయదలుచుకుంటున్న స్థానాలపై దృష్టి పెట్టి పనులు చేస్తున్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రిజర్వేషన్లు మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మన్ తో పాటు, మున్సిపాలిటీల వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి.దీంతో తాము పోటీ చేయదలుచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో.. అన్న భయంతో ఆశావాహులు ప్రస్తుతం స్తబ్ధుగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు.

**పెరగనున్న గ్రామపంచాయతీ ల సంఖ్య...**

ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాల్లో 1540 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 1770కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా ఇటీవల ప్రభుత్వం మరో 27 గ్రామపంచాయతీల పెంపుకు జీవో విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 844 గ్రామపంచాయతీలు ఉండగా మరో 12 సర్పంచ్ స్థానాలు పెంచడంతో .. 856కు చేరింది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా మరో 11 సర్పంచ్ స్థానాలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ అందుకు సంబంధించిన గెజిట్ను విడుదల చేయడంతో ఆ జిల్లాలో గ్రామపంచాయతీల సంఖ్య 486కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు మండలంలో బైరాన్పగర్ బొమ్మలరామారం మండలంలో ఖాజీపేట, మోటకొండూర్ మండలంలో హబీబ్నగర్, పెద్దబావి, తుర్కపల్లి మండలంలో పూజానాయకుంట తండా, ఇంద్రానగర్లో నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయి. సూర్యాపేట జిల్లాలో మండలం గుర్రంతండా, సూర్యాపేట మండలంలో రూపాతండా, అజ్మీరాతండా, ఎక్లాస్ఖాన్పేట, జానపల్లి, లాల్సింగ్తండా, దుబ్బతండా, జబ్బుతండా, కొండాయిగూడెం, గుట్టకిందతండాలు నూతనంగా ఏర్పడ్డాయి. అదే నల్గొండ జిల్లాలో చందంపేట మండలంలోని బొడ్డుపేటతండా, మల్లెచెల్క, అంజీపురం, బాలాజీతండా, దేవరకొండ మండలం, గొట్టిపల్లి, గిరిజానగర్, డిండి మండలం కదికలదండా, కొండమల్లేపల్లి మండలం,పకీరపురం, నేరేడుగొమ్ము మండలం సుద్దబాయితండా, జోడుబావితండా, పీపీపల్లి మండలం, పోతురెడ్డిపల్లి, సింగరాజుపల్లి, రంగారెడ్డిగూడెం, మదారిగూడెం, గండమీదితండా, పిల్లిగుండ్లతండా, మునుగోడ్ మండలం బీరెల్లిగూడెం, కాజీవారిగూడెం, అనుముల మండలం, కుపాస్పల్లి, రాజీవారిగూడెం, గుర్రంపోడ్ మండలం, కట్టవారిగూడెం, పెద్దాపురంలో పుల్యాతండా, సంగారం, తిరుమలాసాగర్లోని చిన్నచెపునుతండాలు, నూతన గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయి. నల్గొండ జిల్లాలో 855 గ్రామపంచాయతీల్లో 7392 వార్డుల్లో సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీల్లో వాటి పరిధిలో 4388 వార్డుల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీ వాటి పరిధిలోని 3698 వార్డుల్లో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2020లో నూతనంగా పచ్చజెండా ఊపిన పంచాయతీరాజ్ చట్టాలను అనుసరించి ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఎస్సీ జనాభా కలిగి ఉన్నారో సదరు గ్రామాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. ప్రస్తుతం రొటేషన్ పద్ధతిలో ప్రభుత్వం ఎన్నికలకు పోయేందుకు కసరత్తు చేస్తున్న సందర్భంలో 2020లో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వ్ గ్రామాలను వదిలి పెట్టి 2011 జనాభా లెక్కల ప్రకారం మిగిలిన గ్రామాల్లో ఎక్కడైతే ఎస్సీజనాభా ఎక్కువ ఉంటే సదరు గ్రామాల్లో ఎస్సీలకు దక్కాల్సిన గ్రామాలు రిజర్వ్ కానున్నాయి. ఉదాహరణకు గుండాల మండలంలో 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలోని వంగాల, పాచిళ్ళ, బండకొత్తపల్లి, గరుడాపురం గ్రామాలు ఎస్సీ జనాభా అధికంగా ఉన్నందున సదరు గ్రామపంచాయతీలు ఎస్సీ కేటగిరికే రిజర్వ్ అయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం రొటేషన్ పద్ధతిల్లో ఎన్నికలకు వెళితే ఇదే మండలంలోని అనంతారం, కొమ్మాయిపల్లి, తుర్కలాషాపురం,మరిపడగ గ్రామపంచాయతీలకు ఎస్సీలకు రిజర్వ్ అయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. రిజర్వేషన్లపై మరో రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.

**సమగ్ర సర్వే ఆధారంగానే..?**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి అభ్యర్థుల రిజర్వేషన్లపై అధికార యంత్రాంగం తోపాటు రాజకీయ పార్టీలు, ఆసక్తి గల అభ్యర్థు ల్లో చర్చ మొదలైంది. 2018లో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విధంగానే రిజర్వేషన్లు ఉంటాయా... లేదంటే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను మారుస్తారా అనేది తేలాల్సి ఉంది. అయితే ఈ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేకపోయినా సమగ్ర సర్వే ఆధారంగానే రిజర్వేషన్లు ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

మూడు విడతలుగా ఎన్నికలు..

జిల్లాలో మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఒక్కో విడతకు 1200 బ్యాలెట్ బ్యాక్సు అవసరం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు జిల్లాలో బ్యాలెట్ బ్యాక్సు సరిపడా లేకపోవడంతో ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి దాదాపు 1500 బ్యాలెట్ బ్యాక్సును జిల్లాకు తీసుకొచ్చారు. ఇక ఎన్నికల్లో కీలకమైన ఓటరు జాబితాను అధికారులు సిద్ధం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో విడుదల చేసిన జాబితాకు తోడుగా కొత్త ఓటర్లను జోడించి నూతన జాబితా రూపొందించారు. ఎన్నికల నిర్వ హణ కోసం వివిధ స్థాయిల్లో దాదాపు 6200 మందిసిబ్బంది అవసరం ఉన్నట్లు గుర్తించారు. అదేవిధం గా జిల్లాలో వార్డుల వారీగా పోలింగ్ బూత్ల గుర్తిం పు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే పోలింగ్ బూత్ల గుర్తింపుపై రాజకీయ పార్టీలతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలను అధికారులు పూర్తి చేశారు.

**సర్పంచ్ కంటే ముందే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలు...?**

**తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ,** జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక కసరత్తును సైతం పూర్తి చేసినట్లు తెలిసింది. అన్ని రకాల లెక్కలు వేసుకున్నాకే ఈ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. గతంలో సర్పంచ్ఎన్నికల కంటే ముందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించినట్లు అధికారులు చెబుతున్నారు. క్రమంలోనే ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. సాధారణంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు పార్టీల గుర్తుల ఆధారంగా ఎన్నికలు జరుగుతాయి. పార్టీ గుర్తుల మీద జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు అధికార పార్టీకే అత్యధిక స్థానాలు దక్కినట్లు గత చరిత్ర స్పష్టంచేస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను సర్పంచ్ ఎలక్షన్స్ కన్నా ముందే నిర్వహిస్తే ప్రభుత్వానికి సానుకూల ఫలితాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనువైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుందని అధికార పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది....

**రాజకీయాల మార్పుతో..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పదేండ్ల సంవత్సరాలపాటు బిఆర్ఎస్ హవా కొనసాగింది! ప్రస్తుతము కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వ్యూహారచనలు చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వంపై ఏర్పడుతున్న వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని ప్రతిపక్షాల నేతలు మరోవైపు అంచనా వేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా పట్టు సాధించాలని అధికార పార్టీ నేతలు దృఢ నిశ్చయంతో ఉన్నారు



## నూతన పోలీస్ స్టేషన్ పరిశీలించిన ఎస్పీ

**మంగపేట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** మంగపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ మంగళవారం పరిశీలించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీ శబరిష్ కు స్థానిక ఎస్సై టివిఆర్ సూరి స్వాగతం పలికారు. అనంతరం నిర్మాణం పూర్తయి పెయింటింగ్ చివరి దశలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి నిర్మాణం పట్ల ఎస్పీ డాక్టర్ శబరిష్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

- పర్యాటకులకు ఆహ్లాదం పంచేలా బ్లాక్ బెర్రీ దీవి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి, (నినాదం) :** పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం రాత్రి తాడ్వాయి మండలం మొండ్యాల తొగు సమీపంలోనీ బ్లాక్ బెర్రీ దీవిని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది ఆఫ్రికా అడవులు, అమెరికా అసలే కాదని అమెజన్ అడవి అంతకన్నా కాదని ఇది ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలం లోని మొండ్యాల తోగు బ్లాక్ బెర్రీ దివి అని అన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ములుగు జిల్లాలో అనేకమైన టూరిజంను అభివృద్ధి చేసి చూపిస్తామని, ఇప్పటికే ములుగు జిల్లా లో లక్నవరం,రామప్ప,బొగత జలపాతం, లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం, ఆదివాసులు జాతర మేడారం లాంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా ములుగు జిల్లా టూరిజం హబ్ గా ఉండటం గర్వకారణమని అన్నారు. ఇలాంటి స్పట్లను గుర్తించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పం తో జిల్లా కలెక్టర్ డిఎఫ్ఓ ఇతర శాఖల అధికారులు పని చేస్తున్నారని, ఈ జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఆయుర్వేద వైద్యశాల తరహాలో బ్లాక్ బెర్రీ ఏర్పాటు.**

వైద్యశాలను ఏర్పాటు చేసిన తరహాలోనే పస్రా - తాడ్వాయి గ్రామాల మధ్యగల దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీ ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ ప్రాంతాలలోని వాగులు వంకల ద్వారా ప్రవహిస్తున్న నీటిని సేవిస్తే పలు రకాల వ్యాధులు నయమయ్యే అవకాశం ఉందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కన్నాయిగూడెం, ఏటూరు నాగారం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఏటూరు నాగారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ క్రూషల్ నిధుల ద్వారా అటవీ శాఖ ఏర్పాటు చేసిన బ్లాక్ బెర్రీ ఎంతో ముచ్చటగా ఉందని, పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకునే అవకాశం ఉందని అన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలోని పలు రకాల వనమూలికలను తాకుతూ ప్రవహిస్తున్న నీటిని సేవించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, వ్యాధులను నయం చేయడమే కాక ఆయుష్షును పెంచుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, దేశ విదేశీయుల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. జిల్లా కేంద్రానికి ప్రవేశిస్తున్న సమయంలోనే గట్టమ్మ తల్లి ఉండడం, అక్కడి నుండి కొంత దూరం రాగానే యునెస్కో గుర్తింపు పొందిన 800 సంవత్సరాల నాటి రామప్ప ఆలయం సరస్సు పర్యాటకులను కనువిందు చేస్తున్నదని అన్నారు. రామప్పలో 70 కోట్ల రూపాయలతో కాటేజీలో ఏర్పాటుతో పాటు ఐలాండ్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, అక్కడి నుండి కొంత దూరం రాగానే లక్నవరం సరస్సు, సరస్సులో ఉయ్యాల వంతెలతో పాటు మూడవ ఐలాండ్ ను సైతం ఇటీవలనే ప్రారంభించుకున్నామని వివరించారు. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతర, మల్లూరు లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం, గోదావరిపై అతిపెద్ద వంతెన, దానికి సమీపంలోనే బోగత జలపాతం లాంటి పర్యాటక ప్రాంతాలతో పాటు దైవభక్తి కలిగిన ఆలయాలు, దట్టమైన అడవి ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. రానున్న రోజులలో ఏజెన్సీ గ్రామాల్లో ట్రైబల్ హట్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై పాత్రికేయులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె కోరారు.





# నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

- మల్టీ జోన్-2 ఐజి వీ. సత్యనారాయణ




**భూపాలపల్లి, (డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** నేరాలు నియంత్రణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుల పనితీరు భేష్ అని మల్టీజోల్ -2 ఐజి వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, ఆర్మ్డ్ రిజర్వు ( ఏఆర్ ) ప్రధాన కార్యాలయం, డిసిఆర్బీ, డిపిఓ, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, వివిధ విభాగాల పనితీరును ఐజి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమని, ప్రస్తుతం మావోయిస్టులు తగ్గుముఖం పట్టినప్పటికీ పలిమల మండలం అనేది కీలకమని అన్నారు. జిల్లా సరిహద్దులుగా మహారాష్ట్ర చత్తీస్గఢ్ రాష్ట్రాలు ఉన్నాయని, జిల్లా పోలీసులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అమలు బాగుందని ఐజి పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు సవాల్ గా మారాయని అన్నారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు అధికారులు,, సిబ్బంది కృషి చేయాలని ఐజి సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీలు బోనాల కిషన్, వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏఓ ఫర్హాన, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్మెంట్ బ్రాంచ్,
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టీఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్పి రోడ్, సికింద్రాబాద్-500003.
ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619-GJS-REDEMPTION NOTICE-2024 తేదీ: 23.12.2024

**విమోచన ప్రకటన**

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు: మెస్సర్స్ జిజెఎస్ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ & రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం 852 & 853, అయ్యప్ప సొసైటీ రోడ్ నెం 45, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్-500081, శ్రీ జంగం గోపి తండ్రి పోశన్న, ప్లాట్ నెం 51008, బ్లాక్ 5, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్, 7వ ఫేజ్ కెపిహెచ్బి కాలనీ, కూకట్పల్లి, హైదరాబాద్-500072, (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ జంగం విశ్వనాథ్ తండ్రి జంగం కాంతయ్య, ఇం.నెం. 2-26, జంకం పేట్, బిసి వాడ, వేల్పూర మండలం, నిజామాబాద్-504001. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కన్నపు రాజమ్మ వేణుగోపాలరావు తండ్రి కన్నపు బీసయ్య, ఇం.నెం. 8-2-674/బి/2/6/ఎ, మౌంట్ బంజారా, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ అభినవ్ రావు కూచిపుడి తండ్రి కూచిపుడి బాబురావు, విల్లా నెం. 14, అపర్ణా కౌంటి, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్-500050 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ బొబ్బిలి చిన్న గంగారామ్ తండ్రి రావులు, ఇం.నం.1-19/26/సి, చేపూర్, ఆర్మూర్ (మం) నిజామాబాద్ 504001 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ చుక్కపల్లి రామ్ మోహన్ రావు తండ్రి చుక్కపల్లి శ్రీనివాస్ రావు, ఇం.నెం.8-3-191/583, ప్లాట్ నెం 24/సి, వెంగళ రావు నగర్, హైదరాబాద్-500038. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కల్లెడ రాజన్న తండ్రి శ్రీ కల్లెడ పోషయ్య యొక్క చట్టబద్ద వారసులు, ఇ.నెం. 6-27, పడ్గల్ (గ్రా॥), వేల్పూర (మం॥), నిజామాబాద్-504001 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి ఎలిజబెత్ జి భర్త శ్రీ వర ప్రసాద్ రాజు జి యొక్క చట్టబద్ధ వారసురాలు, నివాసం 4-7-146,17, రాఘవేంద్ర నగర్ కాలనీ, హయత్నగర్, రంగారెడ్డి-501505 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కేంసారం సత్తయ్య తండ్రి లేట్ కేంసారం పోచయ్య, ఇం.నెం. 8-1-137, షేక్పేట్, గోల్కొండ, హైదరాబాద్ 500008 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి కె ప్రణీత భర్త కేంసారం సత్తయ్య యొక్క చట్టబద్ధ వారసురాలు, ఇం.నెం. 8-1-137, షేక్పేట్, గోల్కొండ, హైదరాబాద్ 500008 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు).

సర్/మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు.

SARFAESI రూల్స్లోని రూల్ 8(6)తో చదవుబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద సదరు నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారును నియమించినారని మీకు తెలియజేయడమైనది.

కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ వారి అధీకృత అధికారి రూ. 125,33,51,736.85/- (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) మరియు వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ రుణగ్రహీత/సంస్థ అయిన మెస్సర్స్ జిజెఎస్ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులకు (పైన తెలిపిన పేర్లు) తేది: 06.10.2022న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే.

కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: 15.04.2023, 17.04.2023 & 19.04.2023 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను హైదరాబాద్ వద్ద గల ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని, మైసూర్ వద్ద గల ఫ్లాట్లను తేది: 18.05.2023న స్వాధీనం చేసుకున్నారు. తదుపరి లాంఛనముగా/భౌతికముగా స్వాధీనం చేసుకున్నట్లు స్వాధీనతా నోటీసును క్రింద తెలిపిన దినపత్రికలలో ప్రచురించినారు. 1. తేది: 21.04.2023న బిజినెస్ స్టాండర్డ్, హైదరాబాద్ ఎడిషన్. 2. తేది: 21.05.2023న ద న్యూ సండే ఎక్స్ప్రెస్, మైసూర్ ఎడిషన్లో. 3. తేది: 21.05.2023న మైసూర్ సంయుక్తలో. 4. తేది: 21.04.2023న నవ తెలంగాణలో ప్రచురించినారు.

SARFAESI రూల్స్లోని రూల్ 8(6)తో చదువబడుతూ SARFAESI యాక్టు, 2002లోని నిబంధనలు అనుసరించి తేది: 04.10.2022 నాటికి రూ. 125,33,51,736.85/- (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది 30 రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొనెదరని ఈ దిన పత్రికలో ప్రచురించబడును.
1) సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా
2) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా 3) ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా 4) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఈ దిన పత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు మీకు హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకొను హక్కు కోల్పోవుదురు. సదరు చట్టము/ లేదా ఏదైనా అమలులో ఉన్న ఇతర చట్టము క్రింద బ్యాంకు వారు హక్కులకు భంగం కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.12.2024, ప్రదేశము: సికింద్రాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్మెంట్ బ్రాంచ్,
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టీఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్పి రోడ్, సికింద్రాబాద్- 500053.
E-MAIL:cb7619@canarabank.com

Ref: 7619-NAOLIN-REDEMPTION NOTICE-2024 Date: 23.12.2024

**విడిపించుకొను నోటీస్**

దిగువ వారికి: రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారు: మెస్సర్స్ నయోలిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), ఇం.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు యుఎంఎ హైదరాబాద్ హౌస్ రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్. 500082. శ్రీ ప్రభాకర్ రెడ్డి నల్లపు (హామీదారు) 2-2-18/19 ఫ్లాట్ నం.102 సాయి అన్నపూర్ణ అపార్ట్మెంట్స్ డి డి కాలనీ, బాగ్ అంబర్పేట్ హైదరాబాద్ - 500013, తెలంగాణ. శ్రీమతి శైలజ నల్లపు (హామీదారు) ఇం.నెం. 2-2-18/19, ఫ్లాట్ నం.102 సాయి అన్నపూర్ణ అపార్ట్మెంట్స్ డి డి కాలనీ, బాగ్ అంబర్పేట్ హైదరాబాద్ - 500013, మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హామీదారు) ఇం.నెం. 6-3-1090/1/1, 3వ అంతస్తు యుఎంఎ హైదరాబాద్ హౌస్ రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ హైదరాబాద్-500082, తెలంగాణ.

డియర్ సర్/మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్గా రెఫర్ చేయబడును) SARFAESI రూల్స్లోని రూల్ 8(6)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయుటకు చట్టము క్రింద నియమించబడినారు.

కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ సోమాజిగూడ, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి మరియు ఇతర కన్సార్టియం లెండర్స్ యొక్క అధీకృత అధికారు/ల రుణగ్రహీత/సంస్థ మెస్సర్స్ నయోలిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలుపబడిన పేర్లు) వారికి దిగువ తెలిపిన తేదిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్లు జారీ చేసిన విషయము మీ అందరికీ విదితమే.

| క్ర.సం. | బ్యాంక్ పేరు | డిమాండ్ నోటీస్ 13(2) ప్రకారం బకాయి | డిమాండ్ నోటీస్ తేది |
|---|---|---|---|
| 01 | కెనరా బ్యాంక్ (లీడర్) | 84,58,13,044.31 | 24.05.2023 |
| 02 | యూకో బ్యాంక్ | 37,11,91,360.14 | 28.07.2023 |
| 03 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 35,38,26,880.53 | 07.08.2023 |
| 04 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 33,81,34,555.00 | 14.12.2023 |
| 05 | కర్ణాటక బ్యాంక్ | 8,38,69,216.69 | 15.12.2023 |
| | మొత్తం | 199,28,35,056.67 | |

సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తం రూ. 199,28,35,056.67 (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించమని మిమ్మల్ని డిమాండ్ చేయడమైనది.

కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారులు విఫలమైనందున, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద తేది: 27.02.2024 & 28.02.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు మన తెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 03.03.2024న ప్రచురించినారు.

SARFAESI రూల్స్లోని రూల్ 8(6) తో చదువబడు SARFAESI చట్టములోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది: 21.05.2023 నాటికి రూ. 199,28,35,056.67 (రూపాయలు నూట తొంభై తొమ్మిది కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనము చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులు (షెడ్యూల్-ఎలో తెలిపిన విధముగా)ను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు చట్టం క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
యాక్ట్లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

**షెడ్యూల్-ఎ (సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు)**

1. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉంది యాదగిరి-భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం), పెద్దకందుకూరు గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 270/ఎ, 270బి/1, 270/డిలో ఉన్న 6352.5 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ భూమి ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. శైలజకు చెందిన భూమి, దక్షిణం: ముద్దసాని జోతి భూమి, తూర్పు: సర్వే నెం.270లో భూమి, పశ్చిమం: జాతీయ రహదారి నెం.202 రోడ్డు. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి.
2. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉంది యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట (మం), పెద్దకందుకూరు గ్రామంలో సర్వే నెం 270/ఎఫ్లో ఉన్న 1936 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ భూమి ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: సహోదర్ రెడ్డి యొక్క భూమి & 9'-2" వెడల్పాటి రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: ఎన్. ప్రభాకర్ రెడ్డి యొక్క వ్యవసాయ భూమి. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్. వెంకట్ రెడ్డి
3. శ్రీమతి నల్లపు శైలజ భర్త శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉంది వరంగల్ జిల్లా హసన్పర్తి మండలం భీమారం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో 300 చదరపు గజాల విస్తీర్ణంలో సీరియల్ నంబర్ 23 (మంజూరైన లేఅవుట్ ప్లాన్ ఎల్పి నెం. 5/93 నుండి) ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.24, దక్షిణం: ప్లాట్ నెం.22, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇతరుల ప్లాట్. టైటిల్ హోల్డర్ పేరు శ్రీమతి నల్లపు శైలజ భర్త శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి.
4. వరంగల్ జిల్లా హసన్పర్తి మండలం, భీమారం గ్రామంలో 300 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నంబర్ 22 (మంజూరైన లేఅవుట్ ప్లాన్ ఎల్పి నెం 5/93 నుండి) యొక్క ఇఎంటి శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉన్నది. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.23, దక్షిణం: ప్లాట్ నెం.21, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇతరుల ప్లాట్లు. టైటిల్ హోల్డర్ పేరు శ్రీమతి. నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి.
5. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎన్ వెంకట్ రెడ్డి పేరున ఉంది నల్గొండ జిల్లా, నల్గొండ జిల్లా వేదిక, గూడూరు గ్రామం, స్పేస్ వ్యాలీ కౌంటీ, 529.26 చ.మీ.లకు సమానం లేదా 633 చ.గ.ల ఏరియాలో సర్వే నెం.357/పార్ట్ లోని ఓపెన్ ప్లాట్ నంబర్ 122 (రెసిడెన్షియల్ జోన్) యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.121, దక్షిణం: ప్లాట్ నెం. 123, తూర్పు :40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం. 119,118 & 117. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీ ఎన్ వెంకట్ రెడ్డి.
6. మెస్సర్స్ నయోలిన్ క్యాపిటల్ వెంచర్స్ పేరున ఉంది (ఇప్పుడు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడుతుంది) (వ్యవసాయేతరగా మార్చబడిన భూమి) తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, పెద్దకందుకూరు గ్రామంలో సర్వే నెం. 271/బిలో ఉన్న 9680 చ.గ.లు లేదా ఎ.2-00 గుం.ల విస్తీర్ణంలో ఉన్న అన్ని ఓపెన్ భూమి యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వరి డెవలపర్లకు చెందిన భూమి & నయోలిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన భూమి, దక్షిణం: సర్వే నెం.271లోని భూమి, తూర్పు: సర్వే నెం.245లోని భూమి. పశ్చిమం: మెస్సర్స్ నయోలిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన భూమి. టైటిల్ హోల్డర్ పేరు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
7. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ ప్రభాకర్ రెడ్డి పేరున ఉంది రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కొండాపూర్ గ్రామం, జిహెచ్ఎంసి సర్కిల్లోని సర్వేనెంబర్ 196 లో 55 చదరపు గజాల అవిభాజ్య వాటాతో 2050 చదరపు అడుగుల విస్తీర్ణం గల కదిరిస్ అపురూప అర్బన్, 5వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెంబర్ 508 యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఫ్లాట్: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పశ్చిమం : ఖాళీ ప్రదేశం. అపార్ట్మెంట్ సరిహద్దులు: ఉత్తరం: యజమానుల భూమి, దక్షిణం: 120 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 60 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి భూమి. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి.
8. మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉంది నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూరు గ్రామం, ఎస్. నెం. 272 లోని యాదాద్రి టెంపుల్ పార్ట్ ఎ సమీపాన 11198.70 చదరపు గజాలలోని 3798.70 చదరపు గజాల విస్తీర్ణం గల హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస మరియు వాణిజ్య భూమి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నంబర్ 272/ఎ లోని పార్ట్ బి భూమి, దక్షిణం: 15 అడుగుల ఇంటర్నల్ రోడ్డు మరియు ఎన్సివిపిఎల్ మరియు ఎన్ఐపిఎల్ భూమి, తూర్పు: రోడ్డు మరియు ఎస్ నెంబర్ 243 లోని పొరుగువారి భూమి, పశ్చిమం: రాజరాజేశ్వరి డెవలపర్స్కు చెందిన భూమి. టైటిల్ హోల్డర్ పేరు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
9. మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉంది నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూరు గ్రామం, ఎస్. నెం. 272 లోని యాదాద్రి టెంపుల్ పార్ట్ బి సమీపాన 11198.70 చదరపు గజాలలోని 3700 చదరపు గజాల విస్తీర్ణం గల హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస మరియు వాణిజ్య భూమి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నంబర్ 272/ఎ లోని పార్ట్ సి భూమి, దక్షిణం: సర్వే నంబర్ 272/ఎ లోని పార్ట్ ఎ భూమి, తూర్పు: రోడ్డు మరియు ఎస్ నెంబర్ 243 లోని పొరుగువారి భూమి, పశ్చిమం: రాజరాజేశ్వరి డెవలపర్స్కు చెందిన భూమి. టైటిల్ హోల్డర్ పేరు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
10. మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉంది నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూరు గ్రామం, ఎస్. నెం. 272 లోని యాదాద్రి టెంపుల్ పార్ట్ సి సమీపాన 11198.70 చదరపు గజాలలోని 3700 చదరపు గజాల విస్తీర్ణం గల హైదరాబాద్ - వరంగల్ నేషనల్ హైవే వద్ద నివాస మరియు వాణిజ్య భూమి. సరిహద్దులు: ఉత్తరం: వాగు & రోడ్డు, దక్షిణం: సర్వే నంబర్ 272/ఎ లోని పార్ట్ బి భూమి, తూర్పు: రోడ్డు మరియు ఎస్ నెంబర్ 243 లోని పొరుగువారి భూమి, పశ్చిమం: రాజరాజేశ్వరి డెవలపర్స్కు చెందిన భూమి. టైటిల్ హోల్డర్ పేరు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
11. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉంది తెలంగాణ, సోమాజిగూడ, రాజ్భవన్ రోడ్ వద్ద రెండు కార్ పార్కింగులతో 129.43 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో డి.నెం. 6-3-1090/1/1/3, ఉమా హైదరాబాద్ హౌస్, 3వ అంతస్తు వద్ద ఉన్న వాణిజ్య యూనిట్ యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం మరియు పొరుగువారి ఆస్తి, దక్షిణం: రాజ్ భవన్ మెయిన్ రోడ్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కారిడార్ మరియు లిఫ్ట్. టైటిల్ హోల్డర్ పేరు శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి.
12. మెస్సర్స్ నయోలిన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇప్పుడు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్గా పిలువబడుతుంది) పేరున ఉంది తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూరు గ్రామం, సర్వే నెం. 271/ఎఎ (అనగా 271/అ (సేల్ డీడ్ ప్రకారం)) వద్ద ఉన్న 5394.20 చ.గ.లు (మొత్తం 7706 చ.గ.ల ఏరియా గల భూమిలో ఇంటర్నల్ రోడ్స్ కొరకు గుర్తించబడిన ఏరియా మినహాయించి) విస్తీర్ణము గల నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: నల్లపు టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన ఖాళీ భూమి, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ఓపెన్ ఏరియా (ఎన్ఐపిఎల్కు చెందినది), పడమర: ఎన్ఐపిఎల్ ఏరియా. టైటిల్ హోల్డర్ పేరు మెస్సర్స్ నయోలిన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
13. శ్రీమతి నల్లపు శైలజ పేరున ఉంది తెలంగాణ, నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూరు గ్రామం, సర్వే నెం. 270/ఎ, 270/ఎఎ/1, 270/ఇఇ లలోని మొత్తం ఎ.5.00 గుం.ల విస్తీర్ణములో ఎ.1-12.5 గుం.ల విస్తీర్ణము గల వ్యవసాయేతర ఖాళీ భూమి యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: రాజరాజేశ్వర డెవలపర్స్కు చెందిన భూమి, దక్షిణం: నల్లపు ప్రభాకర్ రెడ్డికి చెందిన భూమి, తూర్పు: నయోలిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన భూమి & సర్వే నెం.270లోని భూమి, పడమర: జాతీయ రహదారి 202 రోడ్డు. టైటిల్ హోల్డర్ పేరు శ్రీమతి నల్లపు శైలజ భర్త నల్లపు ప్రభాకర్ రెడ్డి.
14. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి పేరున ఉంది తెలంగాణ, నల్గొండ జిల్లా, బీబీనగర్ మండలం, గూడూర్ గ్రామం, స్పేస్ వ్యాలీ, సర్వే నెం. 358 & 359, ప్లాట్ నెం.2 వద్ద ఉన్న 630.50 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ నివాస భూమి యొక్క ఇఎంటి. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.1, తూర్పు: 60' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి.
15. శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి పేరున ఉంది రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ గ్రామం & మండలం వద్ద ఉన్న 140 చ.గ.ల విస్తీర్ణము గల బాలాజీ ఎన్క్లేవ్లోని సర్వే నెం.లు 808 & 809లోని ఖాళీ ప్లాట్ నెం. 8, తూర్పు భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.7, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.8 పడమర భాగము. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ నల్లపు ప్రభాకర్ రెడ్డి తండ్రి ఎన్ వెంకట్ రెడ్డి.

తేది: 23.12.2024, ప్రదేశం: సికింద్రాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## సంపాదకీయం

### బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేడ్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

## ఆ ఒక్క సంఘటనతోనే

# వెళ్లిపోతారా?

### టాలీవుడ్ తరలిపోతుందంటూ.. బ్లాక్‌మెయిల్ ప్రచారాలు



**హైదరాబాద్ :** పుష్ప-2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రదేశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయిది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్టీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్టీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్టీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్టీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు. కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్టీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు. ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్టీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని నిర్మోహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్టీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్టీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్టీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు.

తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు చేశారు. మరో వైపు సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్టీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

# క్రీస్తు జననమే 'క్రిస్మస్'

- ఏసు క్రీస్తు ఉదయించిన వేళ
- రక్షకుడు పుట్టిన రోజు
- నేడు క్రిస్మస్ పండుగ



**ఏసు మార్గం.. సత్యమార్గం..!**

యేసు ఏర్పరిచిన మార్గం.. సత్య మార్గం.. నీతి మార్గం.. ఆయన తత్వం ప్రేమ.. ఆయన బోధనలు ప్రజలను పరలోకం వైపు తిప్పేటివి. యేసు ఏర్పరి చే రాజ్యం పరలోక సంబంధమైంది. ఆయన భూలోకానికి వచ్చింది.. తను నమ్మిన ప్రజలను తనతోపాటు తీసుకెళ్లేందుకే..ఆయన మాటలు జనులకు పాప విముక్తి కల్పించెవి. అందుకే ఆయన లోకరక్షకుడు అయ్యాడు. ఆయన కీర్తిని జీర్ణించుకోలేని దురహంకారులు క్రీస్తుకు శిలువ వేశారు. అవి చూసి జనులంతా కన్నీళ్ళు కార్చారు. మానవతా పరిమళాలలు వ్యాపింప జేసిన యేసును పూర్ణ హృదయంతో క్రిస్మస్ రోజున ఆరాధించి ప్రభువుగా స్వీకరించడం మన కనీస కర్తవ్యం.

**యేసు పుట్టిన రోజు..!**

పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు ఈ లోకమును వచ్చెను. శిలువ మోసిన రక్షకుడు ఏసు ప్రభువు.. 'అమ్మలారా నా కోసం ఏడవకండి..మీ బిడ్డల కోసం ఏడవండి' అని చెప్పాడు ఏసుక్రీస్తు. ఆయన జన్మించిన క్రిస్మస్.. మెర్రి క్రిస్మస్ అంటే ఆనందం, సంతోషం, సమస్త మానవాళిని ఉద్ధరించి వారిని పాప విముక్తులను చేసి దైవ సన్నిధి తీర్చేందుకు ఏసుప్రభువు మానవ రూపంలో జన్మించాడు. నజరేతు గ్రామంలో నివసించే సామాన్య కన్య 'మరియ' ఆమె గొప్ప దైవ భక్తురాలు. ఆమెకు వడ్రంగి యువకుడైన యేసేపుతో వివాహం నిశ్చయమవుతుంది. దైవ సంకల్పంతో మరియ గర్భం దాల్చింది. యేసేపు తన స్వగ్రామమైన బెత్లేహంకు నిండు చూలాలైన మరియను తీసుకెళతాడు. పశువుల పాకలో మరియ కుమారుడికి జన్మనిచ్చింది. పశువుల తొట్టిలో పడుకో బెడుతుంది. పొలాల్లో పశువులను కాసే పశువుల కాపరులకు దేవదూతలు కనిపించి 'మీకు రక్షకుడు పుట్టాడు' అని తెలిపి అదృశ్యమవుతారు. ఆ కాపరులు పశువుల పాకకు వెళ్లి బాల యేసుని చూసి దేవుని మహిమను లోకానికి తెలియజేశారు. ఇలా మానవాళి పాపాలను ప్రక్షాళన చేసేందుకు ఏసు జన్మించాడు. అందుకే క్రైస్తవులు క్రిస్మస్ ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.


**యేసు జననం అద్భుతం..!**

యేసు జన్మించిన తీరు అద్భుతం..ఆయన జీవితం పరమాద్భుతం. యేసు చూపిన మార్గం..ఆయన చేసిన బోధనలు పాటిస్తే జీవితం ప్రేమమయం అవుతుంది. ఆయన మార్గం అందరికీ అనుసరణీయం. ఏసు పుట్టుకకు ముందే దేవుని యందు విశ్వాసం ఉంచిన వారు ఆయనను వేడుకున్నారు. 'ప్రభువా.. ఈ పాప జీవితం నుంచి విముక్తి కల్పించు.. మా దు:ఖ జీవితం లో ఆనందాన్ని ఇవ్వు. వేదన కలతలతో ఉన్న మా బతుకులను శాంతిని నీవు తండ్రి' అని ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న ఆవే దన ఆయనకు మొరపెట్టుకున్నారు. పాప భారంతో సృష్టి యావత్తు మూలుగుతున్న సమయంలో ఏసు లోక రక్షకుడిగా అవతరించాడు.

**వేడుకలకు సర్వం సిద్ధం..!**

పరమ ప్రభువైన యేసు క్రీస్తు జన్మదినం క్రిస్మస్ ను బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. చర్చిలను అందంగా రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. పల్లె పల్లెన ప్రార్థన మందిరాలు ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి.

**యేసు మార్గం పరమ పవిత్రం..!**
**- కల్లెం రాఘుపాల్ రెడ్డి ఫాస్టర్, గూడూరు**



యేసు మార్గం పరమ పవిత్రం. ఆయన చేసిన బోధనలు పాటిస్తే జీవితం ప్రేమమయం అవుతుంది. యేసు జన్మించిన తీరు అద్భుతం. ఆయన జీవితం పరమా ద్భుతం. యేసు చూపిన మార్గం. ఆయన మార్గం అందరికీ అనుసరణీయం. కిస్మస్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటాం.

**యేసు మార్గమే మాకు జీవితం..!**
**- జర్పుల రూపానాయక్, దొబ్బలపహాడ్**



యేసు చూపించిన పమార్గం మాకు జీవితాన్నిచ్చింది. పరలోక దేవుడు మమ్మల్ని రక్షస్తున్నాడు. ప్రతి రోజు ప్రార్థనలు చేసి ఏ పనినైనా మొదలు పెడతాం. ఆయన లోక రక్షకుడు. లోకాన్ని కాపాడే దేవుడు. క్రిస్మస్ పండుగను ప్రతి ఏటా అంగరంగా వైభవంగా జరుపుకుంటాం.

## మానవాళికి ప్రేమను చూపిన యేసు క్రీస్తు

### క్రిస్మస్‌కు ముస్తాబైన పలు చర్చిలు - పశువుల పాకలో జన్మించిన ఏసుక్రీస్తు

ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ గా జరుపుకుంటారు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా నినాదం న్యూస్ ప్రత్యేక కథనం...మండల వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటిన కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్. క్రీస్తు జన్మించిన రోజు కావడం వల్లే క్రిస్మస్ జరుపుకుంటున్నారు యేసు అంటే రక్షకుడు అని అర్థం క్రిస్మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ దేవుడు కొలువు తీరేది ఆత్మలో అయితే... దానికి మార్గం-క్రీస్తు బోధించిన ప్రేమతత్వం, కరుణా,క్షమ, సంపూర్ణ మానవత్వమే మనిషిని మహాపురుషుడిగా, దైవ స్వరూపిడిగా మారుస్తుంది ఇదే క్రిస్మస్ పర్వదినం ద్వారా సమస్త మానవాళికి అందే శుభసందేశం కొంతమంది క్రైస్తవులు డిసెంబర్ 25న మరి కొంతమంది అర్థ డాగ్స్ చెందిన క్రైస్తవులు జనవరి 7న క్రిస్మస్ ను జరుపుకుంటారు రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంతమంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబర్ 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరితో జోసెఫ్ కి పెళ్లి కుదిరింది ఒక రోజున మేరీకి గాబ్రియేలు అనే దేవదూత కలలో కనబడి ఓ మేరి! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మిస్తావు నీకు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలి అతడు దేవుని కుమారుడు అని చెప్పాడు నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన క్రైస్తవ మత మూలపురుషుడు ఇందులో క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్( అభిషిక్తుడు) అని అర్థం వచ్చే పదం నుండి పుట్టిన మకుటం ఇది హీబ్రూలో యేసయ్యకు సమానార్థము కల పదము రెండు వేల సంవత్సరాల క్రితం సంగతి. ఒక అభాగ్యురాలు సమాజ నిరాపేక్షకు గురైన ఒక స్త్రీ ఆ జనం ఎదుట దోషిగా నిలబడింది ఆమె చుట్టూ ఉన్నవారి చేతుల్లో రాళ్లు పాపం చేసిన వారిని రాళ్లతో కొట్టి చంపడం ఆ దేశంలో ఉన్న దారుణమైన ఆచారం ఇంతలో వారి మధ్యలోకి ఒక ఆజానుబాహు వచ్చాడు ఆయన ముఖంలో తేజస్సు రాళ్లతో కొట్టబోతున్న వారు ఒక క్షణం ఆగారు మీలో పాపం చేయని వారు ఎవరు? పాపం చేయని వారు ఎవరైనా ఉంటే, ముందుగా వారే రాయి విసరండి అన్నాడాయన అంతా ఒక్కసారి వెనుతిరిగారు వారి చేతుల్లోనే రాళ్లు కింద పడ్డాయి ఆమె చేతులో జోడించి ఆయన ముందు



మోకరిల్లింది ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు పాపం చేసిన వారికి శిక్ష విధించడం కాదు పాపమే మరణించాలి అలా జరిగితే పాపం లేని మనిషి పాప రహితుడైన ఏసుక్రీస్తుల మారతాడని దేవుని నమ్మకం అందుకే నశించిన దాన్ని వెదికి రక్షించే నిమిత్తం ఆయన తన ఆదిత్య కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపాడని విశ్వసిస్తారు అలా సమస్త మానవాళి పాప పరిహారార్థం దేవుడు నరుడుగా జన్మించిన పవిత్రమైన రోజు క్రిస్మస్. ఏసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలిసింది ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్లి బాల యేసు దర్శించిన ముగ్గురు జ్ఞానులు పరమానంద భరితులయ్యారు ఆ సంతోషానికి గుర్తుగా వారు బాల ఏసుకు మూడు కానుకలను సమర్పించారు. అవి బంగారం, బోలం, పరిమళ సాంబ్రాణి, వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది బోళం సమర్పణకు సూచన తండ్రి అయిన దేవుడు తన కుమారుడైన ఏసుక్రీస్తును ప్రేమతో సమర్పించిన రీతిలో అందరూ ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండడం, ద్వేషాన్ని విడ నాడటం క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యం ఇక ఆనాడు జ్ఞానులు కానుకగా సమర్పించిన పరిమళ సాంబ్రాణి ఆరాధనకు సూచనగా లేఖనాలు పేర్కొంటాయి అహంకారంతో అవమానం వినయ విధేయతలతో జ్ఞానం కలుగుతాయి నీ కన్నతండ్రి హితోపదేశం విను నీ తల్లి వృద్ధాప్యంలో ఉంటే ఆమె నిర్లక్ష్యం చేయకు ఇవి క్రీస్తు పలికిన అమృత వాక్కులు తప్పిపోయిన గొర్రె వంటి అమాయక ప్రజలను వెదికి రక్షించేందుకు ఈ లోకంలోకి వచ్చిన ప్రభువుగా ఆయనను కీర్తిస్తారు ఇందుకు సాదృశ్యంగా ఆయన జన్మించినప్పుడు ఆ శుభ వర్తమానం అమాయకులైన గొర్రెల కాపరులకే ముందుగా తెలియడం అర్చర్యానుభూతి ఏసుక్రీస్తు యొక్క దేవుడి కృప కలిగించే విషయం.

**రచయిత..**
**జర్నలిస్ట్ ఆళ్లపల్లి, నినాదం రిపోర్టర్**
**అంబోజు ప్రవీణ్...**

## పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత

క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగల కన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు.

## సంధ్య థియేటర్ ఘటన

# యాదృచ్ఛికం

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవతం÷- రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది' అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి షరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా.. దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని.. కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

# పేర్ని నాని పిటిషన్‌పై హైకోర్టు అభ్యంతరం

**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు. గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాలశాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల






27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు. పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కాగా.. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు. నోటీసులను పేర్నినాని చూడకపోవడంతో మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.


## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు



**విశాఖపట్టణం, డిసెంబర్24 (నినాదం న్యూస్):** పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోమీటర్లు, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## విజయవాడ కోర్టుకు తెలంగాణ, ఏపీ ప్రజాప్రతినిధులు



**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 మంది నేతలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం కోర్టుకు నేతలు ఈరోజు హాజరయ్యారు. మొత్తం 21 మందిపై కేసు నమోదు అవగా.. వీరిలో ముగ్గురు మరణించారు. మిగిలిన వారిని తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలంటూ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ఎర్రబెల్లి దయాకర్, అమర్నాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి కోర్టుకు హాజరయ్యారు. మరోవైపు విజయవాడ కోర్టు ఆవరణలో ఆంధ్ర తెలంగాణ నేతల కలయికతో సందడి నెలకొంది. ఒకప్పుడు అంతా తెలుగుదేశంలో ఉండి వేరే పార్టీలు మారిన తెలంగాణ నేతలు.. పాత మిత్రులతో ఆత్మీయ సంభాషణ జరిపారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

- మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** వినియోగదారుల చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. వినియోగదారుల హక్కులు, సదుపాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడ్డామని.. ఇక్కడ మోసపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. వినియోగదారుల హక్కులు మర్చిపోయేలా కొందరు వ్యవహరిస్తున్నారన్నారు. టీ పౌడర్ నుంచి కందిపప్పు వరకు కల్తీ జరుగుతుందని తెలిపారు. పిల్లలు తినే చాక్లెట్లలోనూ కల్తీ జరుగుతుందని చెప్పారు. వీటిని నివారించేందుకు అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధాన్యం సేకరణ తర్వాత 24 గంటల్లోనే ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. దీపం -2 పథకం ద్వారా 75 లక్షల గ్యాస్ సిలిండర్లు అందించామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం మాదిరిగానే ప్రతి ప్రైవేట్ సంస్థ జవాబుదారీతనంతో ఉండాలని అన్నారు. చట్టాలు తీసుకువస్తే సరిపోదు, అవి యాక్టివ్‌గా ఉండాలన్నారు.



ప్రతి పాఠశాల, కళాశాలలో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆహార కల్తీ నివారణకు జిల్లాకో ల్యాబ్ ఏర్పాటుకు ఆలోచిస్తున్నామన్నారు. వినియోగదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చట్టంలోని హక్కులను పౌరులు ఉపయోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

## రాజ్యాంగంపై బిజెపికి నమ్మకం లేదు

- అమిత్ షా వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

**విజయవాడ,డిసెంబర్24 (నినాదం న్యూస్):** రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదని ఆంధప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచాడని, ఆయనను ప్రధాని మోడీ వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని డిసెంబర్ 30వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తాం అని తెలిపారు. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసిందని, సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడం లేదన్నారు. ఆదాని అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? అని రామకృష్ణ ప్రశ్నించారు. విజయవాడ దాసరి భవన్‌లో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్, ఇతర నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ 'డిసెంబర్ 26 నుండి శత వార్షికోత్సవాలు ప్రారంభం అవుతాయి. సీపీఐ శత వార్షికోత్సవ సభ ఖమ్మంలో 2026 డిసెంబర్ 26న జరుగుతుంది. దేశంలో కాంగ్రెస్, సీపీఐ మాత్రమే 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలు. సంవత్సరం పొడవునా శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి. 26న విజయవాడలో శత వార్షికోత్సవ సభలు జరుగుతాయని చెప్పారు. 'పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచారు. ప్రధాని అమిత్ షాని



వెనకేసుకొస్తున్నారు. రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదు. రాజ్యాంగ పీఠిక మార్చాలని బీజేపీ ఎంపీ సుప్రీంకోర్టులో కేసు వేశారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని 30వ తేదీన దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతుంది. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసింది. సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడం లేదు, ఆయన బయపడుతున్నారు. ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. చిన్న చిన్న అంశాలపై స్పందిస్తున్న సీఎం ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదు. ఆదాని అంశంపై పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు?. చంద్రబాబు నిద్రా పోతున్నారా? లేక నిద్ర పోయినట్లు నటిస్తున్నారా?. ఆదాని అంశంపై చర్యలు తీసుకొనే వరకు సీపీఐ పోరాటం చేస్తుందని రామకృష్ణ తెలిపారు.

## పులి పంజలా కొట్టగలిగే శక్తి మాలో ఉంది..

- వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** వైసీపీ కీలక నేత ఏపీ కూటమి ప్రభుత్వానికి ఘాట్‌గా హెచ్చరించారు. హత్యకేసులో గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపి నందిగాం సురేష్‌ను వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి , మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. మాజీ ఎంపీ సురేష్‌పై ఆధారాలు లేకుండా కేసులు పెట్టి జైలులో ఉంచారని తెలిపారు. వైసీపీ హయాంలో చట్టం తన పని చేసుకుని వెళ్లిందని పేర్కొన్నారు. చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించి వైసీపీ నాయకులను అక్రమంగా జైల్లో పెడుతున్నారని విమర్శించారు. సీఎం కొడుకే ఫోన్ చేసి సురేష్‌ను ఎలా ఉంచాలనేది పోలీసు అధికారులకు ఆదేశిస్తున్నారని ఆరోపించారు. గుంట నక్కల్లా వ్యవహరించడం వైసీపీకి తెలియదని, ముక్కుసూటి తనమే తమకు తెలుసని అన్నారు. నాలుగేళ్లలో తాము అధికారంలోకి వస్తే మా కార్యకర్తలు చెప్పినా కూడా వినే పరిస్థితి ఉండదని, మీ కంటే బలంగా పులి పంజలా కొట్టగలిగే శక్తి వైసీపీకి ఉందని స్పష్టం చేశారు. వేధించడం అంటే ఎలా ఉండాలో



వైసీపీకి నేర్పుతుందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా టీడీపీ సిస్టమ్‌ను మేనేజ్ చేసుకుంటూ వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తరువాత మరింత మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శించారు. అధికారం ఇచ్చింది ప్రజల శ్రేయస్సు కోసమని ప్రతిపక్షాలపై కక్ష తీర్చుకోవడానికి కాదని అన్నారు. చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు ఎల్లకాలం చెల్లవని సజ్జల పేర్కొన్నారు.

## వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ



**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుపై వైఎస్సార్సీపీ పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పార్టీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. 44 సంవత్సరాల అనుభవాన్ని ప్రజలను మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా 27వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. "మేము ఎన్డీఏ పక్షం కాదు, ఇండియా పక్షం కాదు. మేము మొదటి నుంచి న్యూట్రల్‌గానే ఉన్నాం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. మేము మొదటి నుంచి చెప్తున్నం జెమిలి ఎన్నికలు వస్తాయని. జేపీసీలో నేను కూడా ఒక సభ్యుడిని. జేపీసీ ప్రతి రాష్ట్రంలోని పర్యటిస్తుంది. ప్రతి రాజకీయ పార్టీని కలుస్తుంది. జేపీసీకి పార్టీ వైఖరిని వైఎస్ జగన్ స్పష్టం చేస్తారు" అని విజయసాయిరెడ్డి వెల్లడించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారని.. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపారన్నారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందన్నారు. ఆరు నెలల కాలంలో 75 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని.. సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. నాణ్యమైన విద్యుత్తు, విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మద్యాన్ని అందజేస్తున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు చేశారు.

## నా భార్యను శిక్షించండి... నా కుమారుడిని రక్షించండి

- సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య



**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** జిల్లాలో ఓ వ్యక్తి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. పెనుమూరు మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన మోహనా చారి (45) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు మోహనాచారి తీసిని సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది. తన ఆత్మహత్యకు కారణాలు అందులో వివరించాడు. తన భార్యను ట్రాప్ చేశారని.. ఆమెను కూడా శిక్షించాలి అంటూ వీడియోలో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అనంతరం మోహనాచారి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన మోహనాచారికి భార్య, కుమారుడు ఉన్నాడు. అయితే తన భార్యను సచివాలయంకు చెందిన ఓ ఉద్యోగి ట్రాప్ చేశాడంటూ మోహనాచారి ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఆత్మహత్యకు గుంటిపల్లి సచివాలయంకు చెందిన ఉద్యోగి కారణం అంటూ బాధితుడు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. "నా భార్యను సచివాలయ ఉద్యోగి ట్రాప్ చేసి నాకు దూరం చేశాడు. వారిద్దరిని శిక్షించాలి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వినతి చేస్తూ" పలువురికి మోహనాచారి వీడియో కాల్ చేసి ఆపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. "ఆ ఉద్యోగితో పాటు నా భార్యను శిక్షించండి. నా 8 ఏళ్ల కుమారున్ని కాపాడండి" అంటూ వీడియో కాల్ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశాడు బాధితుడు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్న క్వారీలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. క్వారీలో దూకడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మోహనా చారి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు సెల్ఫీ సూసైడ్‌పై కేసు నమోదు చేశారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**బాలుడి అనుమానాస్పద మృతి**

మరోవైపు విశాఖలో పదమూడేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అరుష్ అమన్ (13) అనే బాలుడు బాత్రూంలో షూ లేస్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలుడి తల్లిదండ్రులు జార్ఖండ్‌లో ఉంటున్నారు. అయితే భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో అమన్ విశాఖలో తాత నివాసంలో ఉంటున్నాడు. ఈక్రమంలోనే బాలుడు ఆత్మహత్య చేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది. అయితే బాలుడు ఎక్కువగా మొబైల్‌లో వీడియో గేమ్స్ ఆడుతుంటాడని తాతా వినోద్ కుమార్ షా.. పోలీసులకు తెలిపాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కేంద్రంలో వైసీపీ పాత్ర తటస్థమే

- ఎంపీ విజయసాయి రెడ్డి

**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కేంద్రంలో ప్రస్తుతం వైసీపీ వైఖరి తటస్థంగా ఉందని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇండియా కూటమికి గాని, ఎన్డీయే కూటమికి సమాంతర దూరంలో ఉన్నామని వెల్లడించారు. ఈనెల 27న ఏపీ లో విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ తలపెట్టిన పోరుబాట పోస్టర్‌ను మంగళవారం విశాఖలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. తాము మొదటి నుంచి న్యూట్రల్‌గానే ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని అన్నారు. జమిలి ఎన్నికలు వస్తాయని వైసీపీ ముందునుంచే చెబుతుందని అన్నారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 15 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపించారు. వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్‌పై భారం పడుతుందని అన్నారు. నాణ్యమైన విద్యుత్ , విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మద్యాన్ని అందజేస్తుందని విమర్శించారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**అమరావతి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. విశాఖ జిల్లా కంచిలి మండలం జక్కర వద్ద జాతీయ రహదారిపై మంగళవారం అతివేగంగా వచ్చిన కారు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులంతా విశాఖకు చెందిన ఒకే కుటుంబంగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.



# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులు, నియోజకవర్గంలోని దుందిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌళిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా



రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుందిగల్ ఏఈ సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

• మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్24( నినాదం న్యూస్):** వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

• పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి



**చేవెళ్ల, డిసెంబర్ 24:( నినాదం న్యూస్):** బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో నిర్వహించిన బూత్ అధ్యక్షుల ఎన్నికకు సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ నెం.265 అధ్యక్షుడిగా ఊరడి కృష్ణ, బూత్ నెం. 266 అధ్యక్షుడిగా చాకలి శివ ప్రసాద్(నాని)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ భద్రత, దేశ అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక బీజేపీయేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ హవా రాబోతోందని, ఆ మేరకు కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊరడి రాములు, వెంకటేశ్, చాకలి వెంకటేశ్, ఊరడి జంగయ్య, అంజయ్య, మల్లేశ్, మల్లయ్య, మహేందర్ పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



**ఆళ్లపల్లి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని కాచనపల్లి రేంజ్ ఇల్లందు డివిజన్ పరిధిలో గల అడవి రామవరం ఆదివాసి గొత్తికోయ అటవీ ప్రాంతం గ్రామాన్ని అటవీ క్షేత్ర అధికారులు పుట్ పెట్రోలింగ్ చేసుకుంటూ కాలి బాటన అడవి రామవరం గ్రామాన్ని చేరుకొని తదనంతరం అటవీ మంటల నివారణ, వన్యప్రాణుల సంరక్షణ చర్యలపై మంగళవారం నాలుగు రేంజర్ల అటవీ సంరక్షణ పరిధిలో ఆదివాసి గిరిజనులతో అడవుల గురించి అవగాహన కార్యక్రమం కాచనపల్లి, గుండాల రేంజర్ చలపతిరావు, నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ అడవి మనది అడవిని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అడవిలో వన్యప్రాణులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని అడవులు నరికి పోడు భూములుగా మార్చకూడదని ఆదివాసి గిరిజనులు వన్యప్రాణులకు హాని కలిగించకుండా ఉచ్చులు వేయకుండా ఉండాలని వన్య ప్రాణులను వేటాడితే వన్యప్రాణుల చట్టం ప్రకారం వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వోలు, సెక్షన్, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగశాలలకు నిధులు మంజూరు

• ఖమ్మం జిల్లాలో 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
• ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలు విడుదల
• సిలబస్ పూర్తిపై దృష్టి సారించాలి



**వైరా డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగాలు నిర్వహించేందుకు మెటీరియల్ లేక కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయ కపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు.వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.ఈ నేపద్యంలో విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించాలి.ఆయా కళాశాలలో ఉన్న ప్రయోగశాలలో విద్యార్థులకు ఉపయోగ పరీక్షలపై అవగాహన కల్పించాలంటే మెటీరియల్ అవసరం.ఈ క్రమంలో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మెటీరియల్ కొనుగోలు నిమిత్తం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా వ్యాప్తంగా 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి.ఒక్కొక్క కళాశాలకు 25 వేల రూపాయలు చొప్పున ప్రయోగాలకు సంబంధించి మెటీరియల్ కొనుగోలుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులతో ప్రయోగాలు కావలసిన పరికరాలు..రసాయనాలు కొను గోలు చేయనున్నారు.కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసి ప్రయోగాలు విద్యార్థుల తో చేయించాలని సూచించారు.వృక్ష, జంతు శాస్త్రాలతో పాటు..భౌతిక రసాయనిక శాస్త్రాలకు సంబంధించి ప్రయోగాలను విద్యార్థులతో చేయిస్తారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు నిర్ణయించిన మేరకు విద్యార్థులతో ప్రయోగాలు ప్రయోగశాలలో చేయించటం లెక్చరర్ల బాధ్యత.ఇంటర్ వార్షిక పరీక్షల్లో వచ్చే మార్కులకు ప్రాక్టికల్ మార్కులు కలపనున్నందున ఈ ప్రయోగాల మార్కులు విద్యార్థులకు ఎంతగానో ఉ పయోగపడతాయి.ఈ క్రమంలోనే విద్యార్థులకు ప్రయోగాలు చేయించేందుకుగాను ప్రభుత్వం మెటీరియల్ కొనుగోలుకు నిధులు విడుదల చేసింది.కొన్ని సంవత్సరాలు గా ప్రయోగాల మెటీరియల్ కొనుగోలుకు నిధులు మంజూరు కాకపోవడంతో ఇబ్బం దులు పడ్డ విద్యార్థులు ప్రస్తుతం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.సైన్స్ తరగతులను బోధించే లెక్చరర్లు కూడా హర్షం ప్రకటిస్తున్నారు.గత సంవత్సరం నుంచి ఇంగ్లీష్ సబ్జె క్టులో కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.వచ్చే ఏడాది ఫిబ్రవరి లో ప్రాక్టికల్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. మార్చి 5వ తేదీ నుంచి థియరీ వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు షెడ్యూల్ ను ప్రకటిం చిన సంగతి తెలిసిందే. దీంతో లెక్చరర్లు ఈ నెలాఖర్ నాటికి సిలబస్ లను పూర్తి గా వించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మెరుగైన ఫలి తాలు సాధించేందుకు కృషి చేస్తున్నారు.రాష్ట్రంలో ఇంటర్మీడియట్ థియరీ వార్షిక ప రీక్షలు మార్చి 5వ తేదీన ప్రారంభమవుతాయి.మార్చి 25న పరీక్షలు పూర్తికానున్నా యి.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం..సైన్స్ విద్యార్థులకు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి.ఈ మేరకు ప్రభుత్వం షెడ్యూ లు ప్రకటించింది.వచ్చే జనవరి 29వ తేదీన ఎథిక్స్..హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జర గనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ జనవరి 31వ తేదీన నిర్వహిస్తారు.ఇంటర్మీడియట్ ప్రథ మ సంవత్సరం..మార్చి 5వ తేదీన..ద్వితీయ సంవత్సరం మార్చి 6వ తేదీన పరీక్ష లు ప్రారంభించేలా ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించి విడుదల చేశా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు మెరుగైన ఫలితాల సాధనకై ఫో కస్ పెట్టారు.తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను మంచిగా ఇం టి వద్ద చదివించాలని సూచించారు.జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు కూడా క ళాశాలలను తనిఖీ చేస్తూ లెక్చరర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేసి నాణ్యమైన వి ద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచిస్తున్నారు. కళాశాల ప్రారంభ సమయానికి ముందు కళాశాల సమయం ముగిసిన తరువాత వి ద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు.ఫి బ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నందున జనవరిలోనే ప్రీ ఫైనల్ పరీక్షలు ని ర్వహించేందుకు కార్యాచరణ ను రూపొందిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలంటే నాణ్యమైన విద్యా బోధ న అందించడం తోపాటు సౌకర్యాలను కల్పించాలి.ఈ క్రమంలోనే ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

## సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు









• క్రిస్మస్ తాతయ్య ఏంజిల్స్ వేషధారణలో చూపర్లను ఆకట్టుకున్న చిన్నారులు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం హెూం జెండా వద్దగల సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలలో నర్సరీ, ఎల్ కే జి, యూకేజీ చిన్నారులచే ప్రత్యేక వేషధారణలో క్రిస్మస్ తాతయ్యలు, ఏంజిల్స్ గా ప్రత్యేక దుస్తులు ధరించి చూపర్లను ఎంతగానో ఆకర్షించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులకు పండుగ విశేషాలను తెలిపే విధంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఆటపాటలతో ఎంతో సందడిగా క్రిస్మస్ వేడుకలను జరిపి చిన్నారుల్లో సంతోషాన్ని నింపే విధంగా నిర్వహణ చేపట్టారు. ఈ వేడుకలు సందర్భంగా ఉన్నత తరగతులు చదివే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చేరి విద్యనభ్యసిస్తున్న చిన్నారులు విద్యార్థులందరికీ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు, సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిస్తూ విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించేలా ప్రోత్సహించడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. నర్సరీ స్థాయి నుండి పాఠశాల అంటే భయము కాకుండా తల్లి ప్రేమను తండ్రిలాలను అందించే విధంగా ప్రోత్సహించడం తమ పాఠశాల ధ్యేయమన్నారు. తో పాఠశాలలోని విద్యార్థులందరికీ కావలసిన పాఠ్యాంశాలను బోధించే అధ్యాపక బృందమంతా ఓర్పు సహనంతో పాటు మాతృ వాత్సల్యం అందిస్తూ తీర్చిదిద్దడమే సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల లక్ష్యమని వివరించారు.

## అపురూప కాలనీ టివిఆర్ మోడల్ హైస్కూల్లో ఘనంగా క్రిస్మస్ కిసాన్ దివాస్ వేడుకలు







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో " క్రిస్మస్, కిసావ్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు టివిఆర్ మోడల్ స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ స్కూల్స్ లలో పివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా సత్యవాణి విద్యానికేతన్ లో కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, ఫాదర్ ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. రకరకాల స్నాక్స్ ఇంటి వంటతో సమానమైన ఆహార పదార్థాలను పాఠశాలలోనే తయారు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ కోటిరెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో..

• వేడుకలకు హాజరైన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ నందానగర్ లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఎంతో ముద్దులయ్యారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి,కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయురాళ్లు, పాఠశాల విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం

**వైరా, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు అనంతరం అధికారులతో మాట్లాడారు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు బిల్డింగ్ నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్తులైన్లను వెంటనే మార్చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నూతి సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీల వెంకట నర్సిరెడ్డి దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ ఏదునూరు సీతారాములు పొదిలి హరినాథ్ వడ్డే నారాయణ పమ్మి అశోక్ పలు శాఖల అధికారులు మండల నాయకులు పాల్గొన్నారు



## క్రీస్తు బోధనలు యావత్ ప్రపంచానికి ఆదర్శం

- ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు
- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీలకు క్రిస్మస్ సందర్భంగా మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలో విందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పాల్గొని ముందుగా క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రీస్తు బోధనలు సందేశం యావత్ ప్రపంచానికి ఆదర్శమని ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ చాలా ప్రత్యేకమైనదని,చల్లని,ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకునే పండగని అన్నారు.మనం ఎప్పటికీ మంచి చేస్తే మరింత మంచి జరుగుతుందని క్రీస్తు బోధనలు తెలిపాయని,తోటి వారిని ప్రేమించాలనే క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికే ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండ్లి రఘువీర్ రెడ్డి,వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, ఐలమల్లు,గుగులోత్ రవి నాయక్,కాలం రవీందర్రా రెడ్డి,ఫాస్టర్లు భాస్కర్,రామాచారి,మహేందర్,గుమ్మడి ప్రభాకర్,దేవరాజు,ప్రసాద్,ఉప్పల జాషువా, దేవ సహాయం,ఉపేందర్,వినయ్ కుమార్,అధికారులు ఆర్డీవో గణేష్,ఎమ్మార్వో సైదులు,ఎంపీడీఓ విజయ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని ఐటీ పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన అయ్యప్ప స్వామీ మహా పడిపూజ, కాటారం మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప చల్లనిచూపు ఉంటుందని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని, ఆయన అనుగ్రహం అందరిపైనా ఉండాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, డిసెంబర్ 24(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి కుమారుడు అవియుక్తరెడ్డి, సతీమణి, ఆలయ కార్యనిర్వాహక అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి కుమారుడు అవియుక్తరెడ్డి, సతీమణి, ఆలయ కార్యనిర్వాహక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ అధికారులు ,సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనంతగిరి మండలంలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగాయిగూడెం గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి.ఇలా పగటిపూట విద్యుత్ దీపాలు వెలిగితే విద్యుత్ వృధా అవుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలోనూ విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఆన్ ఆఫ్ స్విచ్ ను ఏర్పాటు చేసి విద్యుత్తును ఆదా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చాణిక్య పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**కోదాడ, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఉన్న చాణిక్య పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏసుక్రీస్తు అందరివాడు అన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే ఏసుక్రీస్తు కృషి చేశాడు అని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీ ఎన్నికలు



**చింతపల్లి, డిసెంబర్ 24 ( నినాదం న్యూస్) :** మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం బూత్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా 35వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా గజ్జల అభినవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుకుదాల రామకృష్ణ, సముద్రాల నగేష్, ఎన్నం శేఖర్, బొడ్డు మహేష్ గౌడ్, సుంకోజు భాస్కరాచారి, గుండ్లపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి సీతక్క



**మంగపేట, డిసెంబర్ 24 ( నినాదం న్యూస్ ) :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే సీయం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంగపేట మండల కేంద్రంలో నిర్మించిన ఎఫ్.ఆర్.ఓ క్వార్టర్ ను మంత్రి దనసరి అనసూయ సీతక్క, సి.సి.ఎఫ్ ప్రభాకర్ రావు (ఐ.ఎఫ్.ఎస్ ), డి.ఎఫ్.ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) చీమలపాటి మహేందర్ జీ, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి ఆర్.అండ్.బి రోడ్డు నుండి పాత బ్రాహ్మణా పల్లి వరకు, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డు నుండి తిమ్మాపూర్ వయా దోమెడ వరకు, దోమెడ పి.ఆర్. రోడ్డు నుండి నిమ్మగూడెం వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) చీమలపాటి మహేందర్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ భవనాలు లేనిచోట నూతన పరిజ్ఞానంతో భవనాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని రైతులను రాజులను చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశారని, రానున్న రోజులలో రైతు బంధు అందించడంతో పాటు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, ఇప్పటికే రాష్ట్రంలో 52 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా, ములుగు జిల్లాలో 187 మంది ఉపాధ్యాయులుగా, 40 మంది పోలీస్ కానిస్టేబుల్స్ గా ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదింటి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా నేటి ప్రజా ప్రభుత్వం ప్రతి గంటకు మూడు కోట్ల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో సర్వే కొనసాగుతున్నదని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్, మంగపేట తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ బద్రు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైదాకుల అశోక్, మంగపేట అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ కర్రి నాగేంద్రబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీ.వీ. హిదాయతుల్లా, నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, చింతా పున్నారావు, చౌలం వెంకటేశ్వర్లు, వల్లిపల్లి శివప్రసాద్, నాసిరెడ్డి సాంబశివరెడ్డి, ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, కోడం బాలకృష్ణ, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, బండ జగన్మోహన్ రెడ్డి, పూనెం ప్రశాంత్, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేత



**చింతపల్లి, డిసెంబర్ 24 ( నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ బస్ డిపో ఆధ్వర్యంలో నడిపిస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మంగళవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి ప్రతి 15 రోజులకొకసారి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన కె.సుజాత, కు ప్రథమ బహుమతి, నల్లగొండకు చెందిన ఎండి. షకీలా కు ద్వితీయ బహుమతి, ఫకీర్ పురం గ్రామానికి చెందిన ఎస్ మల్లమ్మ లకు తృతీయ బహుమతులను అందజేసినట్లు తెలిపారు.డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి ముగ్గురు మహిళా ప్రయాణికులను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. టికెట్ వెనకాల పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన బాక్సులో వేయాలని ఆయన సూచించారు. సంస్థ అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పదాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



**మంగపేట, డిసెంబర్ 24 ( నినాదం న్యూస్ ) :** పురుగుల మందు తాగి గుండారపు రఘు (21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని చెరుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చెరుపల్లి గ్రామానికి చెందిన గుండారపు ఈశ్వరయ్య కుమారుడు గుండారపు రఘు (21) ఏటూరు నాగారం మండల కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కాగా రఘు కళాశాలకు సక్రమంగా వెళ్లకుండా ఇంటివద్ద ఉండడంతో తండ్రి ఈశ్వరయ్య కళాశాలకు ఎందుకు వెళ్ళడం లేదని మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రఘు సోమవారం సాయంత్రం తమ పంట పొలం వద్దకు వెళ్లి పురుగుమందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న తండ్రి ఈశ్వరయ్య వెంటనే రఘును ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు రఘు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించినట్లు ఈశ్వరయ్య తెలిపాడు. మృతుని తండ్రి ఈశ్వరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.

## నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

- మల్టీ జోన్-2 ఐజి వి. సత్యనారాయణ



**భూపాలపల్లి, (డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** నేరాలు నియంత్రణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుల పనితీరు భేష్ అని మల్టీజోల్ -2 ఐజి వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, ఆర్మడ్ రిజర్వు ( ఏఆర్ ) ప్రధాన కార్యాలయం, డిసిఆర్బీ, డిపిఒ, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, వివిధ విభాగాల పనితీరును ఐజి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతమని, ప్రస్తుతం మావోయిస్టులు తగ్గుముఖం పట్టినప్పటికీ పలిమల మండలం అనేది కీలకమని అన్నారు. జిల్లా సరిహద్దులుగా మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాలు ఉన్నాయని, జిల్లా పోలీసులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అమలు బాగుందని ఐజి పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు సవాల్ గా మారాయని అన్నారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు అధికారులు,, సిబ్బంది కృషి చేయాలని ఐజి సత్యనారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీలు బోనాల కిషన్, వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఒ ఏఓ ఫర్హానా, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.

### వినియోగదారులు వస్తువు విక్రయ

## రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి



**భూపాలపల్లి,డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** వినియోగదారులు వస్తువు కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగ దారుల అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ను ప్రకటించినట్లు తెలిపారు. వినియోగదారులు దైనందిన జీవితంలో కొనుగోలు చేయు వస్తువులకు బాధ్యతగా బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన వస్తువు పాడైతే నిర్ణీత సమయంలో వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి జరిగిన నష్టానికి తగిన పరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు దగ్గర నుండి నిత్యావసర వస్తువులు, బట్టలు,ఆన్లైన్ లో కొనుగోలు చేసిన వస్తువులల్లో వినియోగదారుడు మోసపోయినట్లు కానీ నాణ్యత లేనపుడు కానీ వినియోగదారులు బిల్లుతో పిర్యాదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల తప్పనిసరి బిల్లులను భద్రపరచుకోవాలని సూచించారు. వస్తువు తూకపు సమయంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని తెలిపారు. తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు.

జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజలకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం వినియగదారుల హక్కులు, భాధ్యతలు, న్యాయ సహాయం, చట్టాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిసిఐసి ఇంచార్జి అధికారి మల్లయ్య, డిఆర్డీఓ నరేష్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, రైస్ మిల్లర్స్, గ్యాస్, చౌక ధరల దుకణాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం మండలంలోని సీతారాంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహా రైస్ ఇండస్ట్రీని పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మిల్లర్లను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా రోజువారీ ఎప్పటికపుడు పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాక్ చిట్స్ ప్రక్రియ పూర్తి చేయాలని, మిల్లర్లు ట్రాక్ చిట్స్ ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**కోదాడ, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మంగళవారం కోదాడ మున్సిపాల్టీ పరిధిలో గల శ్రీరంగాపురంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.సర్వే కి వెళ్ళినప్పుడు లబ్దిదారులను వారికి సంబందించిన ఖాళీ స్థలం వివరాలను తెలుసుకొని ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, మేనేజర్ రాబిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గాంధీ తండ్రి మృతి బాధాకరం

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ/రూరల్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పుల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,గౌరవ అధ్యక్షులు పూర్ణ చందర్రావు, గంధం రాము, వాసు,పడిశాలనాగరాజు, తోళ్ల గురు నాథం, ఎస్కే సుభాని. పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చింతపల్లి, డిసెంబర్ 24 ( నినాదం న్యూస్):** నేరేడుగొమ్ము మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బాణావత్ జాను(45) తన భార్య మంగి తో ఆటో ను నడుపుకుంటూ హైదరాబాదుకు వెళుతుండగా మండలంలోని నసర్లపల్లి గ్రామ సమీపంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా రోడ్డు పక్కన ఆపి ఉన్న లారీని మంగళవారం ఢీకొనడంతో జాను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలాంటి హెచ్చరిక బోర్డులు గాని, లైట్లు గాని లేకుండా రోడ్డు పక్కన ఆపిన లారీ డ్రైవర్ ఎండి మొయినుద్దీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భీమనమోని యాదవ్ తెలిపారు.

## జంక్షన్ సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**హనుమకొండ(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎల్కతుర్తి జంక్షన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను కు డా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాక్కడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని, లైటింగ్,జంక్షన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కు డా సిపిఓ అజిత్ రెడ్డి,ఈ ఈ భీమ్రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు మంజూరైన 30వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు శ్రీను టిక్ లాల్ శ్రీను భీమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఐక్యమత్యంతో సాగుదాం..

- వడ్డెర జాతి అభివృద్ధే లక్ష్యం
- వీఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్, శివ కృష్ణ, ఉపేంద్ర



**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** వడ్డెర జాతి అభివృద్దే లక్ష్యంగా ఐక్యమత్యంతో కలిసి ముందుకు సాగుదామని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి శివకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల ఉపేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం వీఆర్పీఎస్ చిల్కానగర్ శాఖ సమావేశంలో వారు మాట్లాడారు... వడ్డెర జాతి అభ్యున్నతికి మనందరం ఏకతాటిపైకి రావాలన్నారు. మనమందరం కలిసి పోరాడితేనే రిజర్వేషన్, హక్కులు పొందగలమని చెప్పారు. వీఆర్పీఎస్ ఎప్పుడు అందర్నీ కలుపుకొని పోతూనే ఉంటుందని, కలిసి నడవాలి అనుకునే వారిని ఎప్పుడు స్వాగతిస్తూనే ఉంటామన్నారు. ఈ సమావేశంలో గండికోట గణేష్, దండుగుల శంకర్, మకల కుమార్, గండికోట లక్ష్మణ్, పల్లపు మల్లేష్, వలపు రాము, వలపు శివ, దండుగులా సందీప్, కుంచపు రాజేష్,గండికోట భరత్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ గుండం బాలాజ బ్రహ్మోత్సవాలు ముగింపు



**అల్వాల్, డిసెంబర్24 (నినాదం న్యూస్):** శ్రీ గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నేటితో ముగిసాయి. మంగళవారం స్వామివారికి హవనము, మహా పూర్ణాహుతి, అవ బత్యోత్సవం చక్రస్థానం. స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 7 గంటలకు పుష్పయాగం తో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అయినట్లు వంశపాయంపర్య ధర్మకర్తలు పరాంకుశం మాధవాచార్యులు, ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వేణు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, రామానుజయ, జయ రాములు భక్తులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి మహమ్మద్ గౌస్




**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** క్రిస్మస్ మానవాళికి కరుణ, శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, బోధిస్తుందని సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ సోదరులకు ఏసిపి శుభాకాంక్షలు తెలిపారు.క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ,ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అని, క్రిస్టియన్ సోదర ప్రేమ ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా హైదరాబాద్ సిపి సివి ఆనంద్ ఆదేశం అనుసారంగా సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ, ఆల్ జోన్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్, మాదన్న పేట్ పీస్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ కమిటీ సభ్యులు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, సయ్యద్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్ కాజా సలీం పీస్ కమిటీ సభ్యులతో నూతన సంవత్సరం, క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏసిపి, ఐఎస్ సదన్ సిఐ నాగరాజుకు మర్యాదపూర్వ కలిసి మిఠాయి తినిపిస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు.. ప్రార్థన మందిరాలలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కాలనీ ఆలయం, మసీద్, పాఠశాల పరిధిలోని పార్క్ వద్ద ఏలాంటి సమస్య ఉన్న పోలీసులను సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి భద్రత పరిరక్షణ ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. పీస్ కమిటీ సభ్యులు సంతోష్ నగర్ నాసా గ్రౌండ్ పరిధిలోని యువకుల బెడత అరికట్టాలని కమిటీ సభ్యులు ఏసిపి దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు నర్సింగ్ రావు, రవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న ఇదేందన్నా..

- సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ప్రభుత్వ భూమి ఆక్రమణ
- సర్వే నెంబర్ 166, 167లలో 1.03 ఎకరాలు హాంఫట్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి మల్లన్న ఇదేందన్నా! కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం గ్రామం సర్వేనెంబర్ 166,167 లలో సిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో1.03 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించడం ఎంతవరకు సమంజసం అని ఆకుల సతీష్ తో పాటు పలువురు బిజెపి నేతలు ప్రశ్నించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహసిల్దార్‌ను కలిసి సూరారం సిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఆక్రమించిన 1.03 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆధారాలతో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 166,167, సూరారం కుత్బుల్లాపూర్ మండలంలో సిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, చిన్న చిన్న నిర్మాణాలు, బస్సు పార్కింగ్, ఆట స్థలం కోసం వాడుకుంటున్న బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి / ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహసిల్దార్ కు అందజేసిన ఫిర్యాదులో వివరించారు.



## ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్)**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్, పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు



సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 211మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సౌరశక్తి ఉత్పత్తి ప్లాంట్లు మహిళలకే..

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఫైలట్ ప్రాజెక్టుగా 5జిల్లాల్లో 231 ఎకరాల్లో ఏర్పాటు
- ప్రభుత్వ భూముల పరిశీలన, రైతులతో భేటీ

**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** సోలార్ పవార్ ప్రాజెక్టులను మహిళా సంఘాల గ్రూపులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ, అసైన్డ్ 300 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా సంఘాలకు సౌరశక్తి యూనిట్లను కేటాయిస్తున్నామని మహిళా రైతులతో కేఎల్ఆర్ అన్నారు. భూములిచ్చిన రైతులకు ప్లాట్లతోపాటు బ్యాంకు గ్యారెంటీ, గవర్నమెంట్ సబ్సిటీ వంద శాతం కల్పించి సౌరశక్తి ఉత్పత్తికి కృషి చేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. సోలార్ ఎనర్జీ, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, సాఫ్ట్ వేర్



కంపెనీల రాకతో ఉద్యోగ, ఉపాధి పెరగటంతోపాటు భూముల విలువ పెరిగి ఈ ప్రాంతం మరో హైటెక్ సిటీలాగా తయారు అవుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయాదని వారితో కలిసి భోజనం చేశారు. రాష్ట్రంలో 5 జిల్లాల్లో ఫైలెట్ ప్రాజెక్టుగా 231 ఎకరాల్లో తొలివిడతగా సోలార్ ప్లాంట్లను మహిళా గ్రూపులతో ఏర్పాటు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సిరిగిపురం రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## రాఘవేందర్ రెడ్డితోనే అభివృద్ధి

**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం శంకు రెడ్డి రాఘవేందర్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని సైదులు దర్గా ధర్మకర్త జంగమ్మ మీనయ్య అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్తుల సౌకర్యార్థం, సైదులు దేవుడు దర్గా ప్రాంగణంలో (రూ.2.50 లక్షలతో)రేకుల షెడ్డు నిర్మాణం పూర్తి చేసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి వెల్దండ మండలం బైరాపూర్ గ్రామ పర్యటనలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్- చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కు ఘన స్వాగతం పలికారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని సైదులు దేవుడు దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం రూ.2,50,000/-ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మాణం పూర్తిచేసుకున్న రేకుల షెడ్ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సైదులు దేవుడు దర్గాలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... సైదులు దేవుడు ఆశీర్వాదాలు గ్రామస్తులందరిపై ఉండాలని కోరుతూ... కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలతో ఐక్యత



ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని తెలియజేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసమై మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని తెలియజేశారు. అదే విధంగా గ్రామస్తులు మాట్లాడుతూ అడిగినా వెంటనే ఇచ్చిన మాట ఇచ్చి నిలబెట్టుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ఎల్లపుడు సైదులు దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,ముందు ముందు ఎలాంటి సందర్భంలో గాని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారితో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, సర్వేశ్, కె.సైదులు, నగేష్, గ్రామస్తులు రామచంద్రయ్య, చెన్నయ్య, వెంకటేష్, జంగయ్య, జగన్, సత్యనారి, పాండులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెతుకు సీమకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి తీరని అన్యాయం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే మెదక్ నియజక వర్గానికి 750 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడం జరిగిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హొదాలో తొలిసారి మెదక్ నియోజక వర్గంలోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయాని దర్శించుకోవడం చరిత్రలో మొదటిసారి అని ఆయన గుర్తుచేశారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. అంతే కాకుండా మెదక్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభత్వ పాలనలో నియోజక వర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని ఆయ విమర్శించారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో మొసలికన్నీరు కార్చి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆయన గుర్తుచేశారు.



**పాపన్నపేట మండలానికి 35 కోట్లు మంజూరు...!**
మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంకు డివైడర్ లు మరియు బటర్ ఫ్లై లైట్స్ తో పాటు ఏడుపాయల్లో రూప్ ఏర్పాటుకు ప్రభుత్వం జి.ఓ. నెం. 810, తేది. 24.12.2024 నాడు 35 కోట్ల రూపాయలు పంచాయితీ రాజ్ శాఖ కు నిధులు విడుదల అయ్యాయని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**అల్వాల్, డిసెంబర్24 (నినాదం న్యూస్):** పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా చలో కలెక్టరేట్ కు బయలుదేరిన అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు ఓల్డ్ ఆల్వాల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తూముకుంట నుండి కలెక్టరేట్ వరకు జిల్లా అధ్యక్షుని నేతృత్వంలో బయలుదేరి కలెక్టరేట్ ఆఫీస్ వద్ద నిరసన చేపడతామని అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి బహిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి ,సూర్య కిరణ్ ఉదయ్ కుమార్ బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, ప్రవీణ్, కేబుల్ శేఖర్ , శ్రీనివాస్ గౌడ్ సాయిరాం గౌడ్ శకుంతల నాయుడు, రమాదేవి, లక్ష్మి, పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉన్నారు.

## అమిత్ షా మాటలు రాజ్యాంగ విరుద్ధం



**కొడంగల్, డిసెంబర్24 (నినాదం న్యూస్):** గతవారంలో పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా”బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేసినట్లు బీఎస్పీ పార్టీ నాయకులు ఇస్వప్ప, అంబేద్కర్ సంఘం నాయకులు రమేష్ బాబు లు ఆరోపించారు. ఈసందర్భంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలనీ, తాను మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని యావత్ భారత దేశానికి క్షమాపణ చెప్పాలని అమిత్ షాను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివిఎంసి మెంబర్ దస్తప్ప, డిబిఎస్ యు నాయకులు లింగం సాయిలు, గౌరగళ్ళ కృష్ణ, సాయిలు, చిన్నయ్య, రేణుక, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించడం బాధాకరం

- కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా పార్లమెంటు హాల్లో సభ్యుల సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించే విధంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం బాధాకరమని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తూంకుంట మందాయపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటరీ సమావేశాలలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అవమానించిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తూ కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా పై తగిన చర్యలు తీసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ పాండ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 24,(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏంజెల్, శాంటాక్లాజ్ వేషధారణలో క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ఇందిరపార్క్ ధర్నాను విజయవంతం చేయండి

### -టీపీటీఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** కేజీబీవీ, యూఆర్ ఎస్ సమగ్రశిక్ష ఉద్యోగులు న్యాయ పరమైన సమస్యల పరిష్కారా నికై డిసెంబర్ 10వ తారీఖు నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం వలన నిరసన నను మరింత ఉదృతం చేసేం దుకై టీపీటీఫ్ ఆధ్వర్యములో డిసెంబర్ 26, వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ ధర్నాను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వేల సంఖ్యలో తరలిరావాలని కరీంనగర్ జిల్లా టీపీటీఫ్ ఉపాధ్యక్షులు శ్రీ మర్రి అవినాష్ పిలుపునిచ్చారు.కస్తూరిభా పాఠశాలలు ఏర్పాటుచేసి అందులో బోధన, భోధనేతర సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, గురుకుల పాఠశాల మాదిరిగా వీరికి సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్నిరకాల సౌకార్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంటలో జరిగిన ధర్నా సన్నద్దత సమావేశములో వారు పాల్గొని మాట్లాడారు. సమగ్రశిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని టీపీటీఫ్ కార్యదర్శి కోడిగూటి తిరుపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట మండల భాద్యులు కొండపాక తిరుపతి, చెన్నబోయిన బాబాయ్య, ఎన్ ప్రభాకర్ టీపీటీఫ్ పూర్వ రాష్ట్రకార్యదర్శి గుంటి ఎల్లయ్య తదితరులు పాల్గిన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

### -నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన అంబాల లత ప్రభు



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో మంగళవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలకు ప్రముఖ కళాకారుడు సీనియర్ జర్నలిస్ట్ దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల లత ప్రభు లు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ హిందువులకు దసరా పండుగ సందర్భంగా, ముస్లింలకు రంజాన్, బక్రీద్ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన విధంగా , క్రిస్మస్ పండుగ సందర్భంగా కూడా తమకు , దాత నందిని డ్రెసెస్ వారి సహకారంతో తోచిన సహాయంగా నిరుపేదలకు సుమారు 30 మందికి షుమారు 15 వేల విలువ చేసే దుస్తులను పంపిని చేయడం ఆనందకరమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ ప్రాంతంలో ఉన్న నిరుపేదల పట్ల జాలి, కరుణ మానవత్వంతో అంటూ సేవా భావంతో తోచిన సహాయాన్ని అందిస్తూ ఆదుకోవాలని కోరారు.అదే విధంగా క్రిస్టియన్ సోదర, సోదరి మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ వారందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు నిండు నూరేళ్ళు జీవించాలనే కోరారు.

## బిఆర్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై రాజ్యాంగం పట్ల అమర్యాదగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను పదవీ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్ద ఏఐసీసీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "బాబాసాహెబ్ అంబేద్కర్ సన్మాన మార్చ్" ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మీ నమ్మకం మండల కేంద్రంలో నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లినట్లు మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి భారత రాష్ట్రపతికి రాసిన లేఖను జిల్లా కలెక్టర్ కి సమర్పించినట్లు ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమాలొ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి పంజాల సతీష్, జన్నుతుల మధుకర్రెడ్డి, చేపూరి రాజు, గాజుల శ్రీనివాస్, అబ్దుల్ రహమాన్, మార్కెట్ డైరెక్టర్ ఎండీ రషీద్ తదితరులు పాలుగోన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**వెల్గటూర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** మండలం లోని ముత్తునూరు గ్రామం లో ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి వినియోగదారుల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు.రెండు సంవత్సరాల కాలపరిమితికి గాను జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా గోళ్ల రాయలింగు,ఉపాధ్యక్షుడు బిడారి భూమయ్య,కార్యదర్శి గాదాసు పోశయ్య, ఇతర కార్యవర్గ సభ్యులుగా సంగ తిరుపతి,సంగ సత్తమ్మ,సింగం లచయ్య,చేపూరి బూమయ్య,మాంచెర్ల రాజవ్వ,కుశనాపెల్ల లక్ష్మి లు ఎన్నికయ్యారు.కార్యక్రమంలో గ్రామస్తులు,రైతులు అనుమల తిరుపతి,అనుమల మంజుల,గోళ్ల తిరుపతి,సంగ వెంకటగిరి,సంగ శ్రీధర్,శ్రీరాముల వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్‌లో కన్నుల పండువగా క్రిస్మస్ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ మరియు క్రిస్మస్ తాత బొమ్మ చితలేఖనం పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత శాంతాక్లాజ్ పిల్లలకు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్ అందజేశాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు,రశ్మిత, ప్రసూన పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో పెరియార్ ఈవీ రామస్వామి 51 వర్ధంతి

- పెరియార్ ఆశయాలను కొనసాగించాలి
- మానవ వికాస వేదిక నాయకులు




**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో పెరియార్ ఈవీ రామస్వామి 51వ వర్ధంతి హ్యూమనిస్ట్ హౌస్ విజ్ఞాన వికాస కేంద్రం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెరియర్ ఇవి రామస్వామి చేసినటువంటి ప్రచారాలు ఆయన ఆశయాలు చాలా చక్కగా వివరించడం జరిగింది పెరియర్ ఇవి రామస్వామి బ్రాహ్మణీయ భావజాలాన్ని కులం,మతాల పేరుతో మనుషులను విడదీయరాదని భారతదేశంలోని మనుషులంతా ఒకటే అని ప్రజలకు ప్రజలందరూ మనిషిని మనిషిగా గౌరవించే సమాజం కోసం పనిచేయాలని కోరారు, మూఢనమ్మకాలను నమ్మవద్దని మనుషుల యొక్క నమ్మకాన్ని ఆసరా చేసుకొని బాబాలు స్వాములు భూత వైద్యులు స్వామీజీలు మోసం చేస్తూ ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీస్తారని ప్రజలకు అలాంటివి నమ్మకూడదని పిలుపునిచ్చారు. సమాజం మార్పు కోసం తన చిన్నతనం నుండి శాస్త్రీయ భావజాలంతో ముందుకు నడుస్తూ ప్రజలకు మూఢనమ్మకాలు ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ అవగాహన కల్పించేవారు.కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేము అనీ పెద్దలు చెప్పినట్టు దేశ ఆర్థిక అభివృద్ధి జరగాలంటే కులాలు మతాలు లేని సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అంటరానితనంపై కూడా అనేక పోరాటాలు చేయడం జరిగింది. జ్ఞానం పొందడానికి మంచి చదువులు చదివి విజ్ఞానం పొంది అజ్ఞానం విడాలని అప్పుడే సమాజ మార్పు జరుగుతుందని కోరినారు.ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభ అధ్యక్షత వహించగా, మానవ వికాస వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు భోగం రమేష్ మరియు బొల్లారం చంద్రమౌళి హనుమకొండ జిల్లా చే పూలదండ వేయించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మిత్ర సంఘాలు పాల్గొని వారి అమూల్యమైన సందేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కలకోటి వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరీంనగర్ కొంకటి స్వామిఉపాధ్యక్షుడు కరీంనగర్ జిల్లా శాఖ పెరిక సుందరయ్య కోశాధికారి హనుమకొండ జిల్లా మిడిదొడ్డి రాజు మానవ వికాస వేదిక సభ్యులు మోలుగురి ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి హుజరాబాద్ కొత్తూరు రమేష్ మానవికాస వేదిక సభ్యులు అడ్వకేట్ పాక సతీష్ అంబేద్కర్ సంఘ నాయకులు బొడ్డు సంజీవ్ కలవ్వల మల్లయ్య అంబేద్కర్ సంఘ నాయకులు బి శ్రీనివాస్ అంబేద్కర్ సంఘ నాయకులు ఆర్ రవితేజ అంబేద్కర్ సంఘ నాయకులు సిహెచ్ శ్రీనివాస్ అంబేద్కర్ సంఘ నాయకులు ఉమా మహేష్ సోషల్ వర్కర్ఎం శ్రీనివాస్ అంబేద్కర్ జి రవీందర్ అంబేద్కర్ సంఘం నాయకులు వి విజయ్ సోషల్ వర్కర్తదితరులు పాల్గొన్నారు

# మార్నింగ్ వాక్... రోగాలకు చెక్



**వెల్గటూర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.కానీ నేటి ఆధునిక జీవన శైలిలో శారీరక పటుత్వం కోల్పోతున్నారు నేటి యువత.ఉరుకుల పరుగుల జీవితం.. కాలంతో పోటీ పడుతూ సాగే జీవనం.. ఆధునిక యుగంలో జనాల నడత మారుతున్నది.నడకకు ప్రాధాన్యం పెరుగుతున్నది.పట్నాలకే పరిమితమైన ఉదయం పూట నడక పల్లెల్లోనూ తెల్లవారక ముందే రోడ్లు మైదానాలు యువత, వృద్ధులు,మహిళలు అనే తేడా లేకుండా సందడిగా కనిపిస్తున్నాయి.పల్లెల్లోనూ ఎముకలు కోరికే చలిని సైతం లెక్క చేయకుండా వేకువ జామునే నడకకు ప్రాధాన్యం ఇస్తున్నారు.ఆరోగ్యంగా ఉండటం కోసం,అలసట నుండి విముక్తి కోసం,రోగాల భారిన పడకుండా శారీరక పటుత్వం కోసం నడక వైపు మొగ్గు చూపుతున్నారు.ఇలాంటి తరుణంలో ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.నడక పై ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుంది.వెల్గటూర్ మండల కేంద్రంలో తెల్లవారు జామునే జగిత్యాల రోడ్,కోటిలింగాల రోడ్ లలో ఉదయం పూట నడకరుల గుంపులు దర్శనమిస్తున్నాయి. యువకులు,వృద్ధులు,మహిళలు మార్నింగ్ వాక్ తో తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు.ఉదయం పూట నడకతో రోజంతా ఉల్లాసంగా గడుపుతామని,వయసు రీత్యా వచ్చే వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని మార్నింగ్ వాకర్స్ పేర్కొంటున్నారు.

**మార్నింగ్ వాక్‌తో ఆరోగ్యం**
**- బయ్యపు నరేందర్ రెడ్డి**



గత కొన్నేళ్లుగా మార్నింగ్ వాక్ చేస్తున్నాను. ముఖ్యంగా చలి కాలంలో ఉదయం పూట నడక ఆరోగ్యానికి చాలా మంచిది.నాతో పాటు చాలా మంది ఉదయమే మార్నింగ్ వాక్ చేస్తుంటాం.ఆహ్లాద కరమైన వాతావరణంలో అందరం కలిసి ప్రతీ రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాం.అనారోగ్యం భారిన పడకుండా ఉండాలంటే నడకే మంచిది.

## కోర్బా ఎక్స్ ప్రెస్ రైలును నడిచేలా చర్యలు తీసుకోండి



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను అయ్యప్ప గురు స్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంటకు చెందిన అయ్యప్ప స్వాములు బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జమ్మికుంట ప్రాంతానికి చెందిన సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు జనవరి 5, 9 తేదీలలో శబరిమలై వెళ్లడం కొరకు మూడు నెలల క్రితం కోర్బా ఎక్స్ ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోవడం జరిగిందని అనివార్య కారణాలవల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేయడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఆందోళనకు గురై కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తన కార్యదర్శి ఐఏఎస్ అధికారి వంశీకి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సంక్షేమమే గాయత్రి బ్యాంక్ లక్ష్యం

- మృతిని కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ
- గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం - వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన గాడి అనిల్ ప్రమాదవశాత్తు మృతి చెందగా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ తమ ఖాతాదారుడైన మృతుడు అనిల్ తండ్రి రవీందర్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు అందజేశారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సేవలతోపాటు, కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని, 24 గంటల ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజల అవసరాలు తక్షణమే తీరుస్తుందని అభినందించారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ వడ్డీకే బంగార ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా 5000 రూపాయలతో రుణాలు అందిస్తున్నామని, రైతులకు వ్యవసాయ రుణాలు కూడా తక్కువ వడ్డీ రేటుకే అందిస్తున్నామని, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో 16 సెంటర్లలో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి పెన్షనర్లకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు,వినియోగదారుల సేవ కేంద్రం వద్ద తమ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని, గాయత్రి బ్యాంకులో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్ లు బ్యాంకు లోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబడతాయని, ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంకు మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.

## అమిత్ షాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** బిజెపికి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని రద్దు చేసేవారేమో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ఒక రక్షణ కవచం లాంటిది సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహిళ మరణానికి కారణమైన హీరో అల్లు అర్జున్ కు మద్దతుగా మాట్లాడిన బండి సంజయ్.. అంబేద్కర్ పట్ల అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినా స్పందించలేదు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం.రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన మహాత్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ దేశ ప్రజలందరూ సమైక్యంగా పోరాడి బిజెపిని తరిమికొట్టాలి. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమిత్ షాను కేంద్ర హోం మంత్రి పదవి నుండి తొలగించాలి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై మరియు రాజ్యాంగం పైన అమర్యాదగా మాట్లాడిన బీజేపీ నేత, కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి ఇందిరా చౌక్ వరకు బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై నేతలు మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం అనేది ఒక రక్షణ కవచం లాంటిదన్నారు.


## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీసీ జేఏసీ సంఘాలు



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్ ):** రాబోయే పట్టభద్రులు ఎన్నికలలో కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ నియోజకవర్గ పట్టబద్రుల అభ్యర్థి వి .నరేందర్ రెడ్డి కి బిసి జేఏసీ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ స్థానిక ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు మాట్లాడుతూ, ఆంధ్ర విద్యా సంస్థలకు దీటుగా కరీంనగర్లో విద్యాసంస్థలు ప్రారంభించి మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించుతున్నారు. బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఒక బీసీ నాయకునికి మద్దతు పలికిన ఆ నాయకుడు ఉద్యోగం వదిలి 19 సంవత్సరాల సర్వీసు వదిలి శాసనమండలికి పోటీ చేస్తున్నానని ప్రకటించి దానిని చూసి మేము మద్దతు ఇవ్వగా ఆ తర్వాత ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేసి ఉద్యోగానికి వెళ్లకుండా సొంతగా ఒక పబ్లికేషన్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నాడు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగపరిచి అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వద్దని గత 30 సంవత్సరాల నుండి కరీంనగర్ లో అందరికి అందుబాటులో ఉండి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ఉన్న వ్యక్తి నరేందర్ రెడ్డి అలాంటి విద్యావేత్తకు మద్దతు ఇవ్వాలని బీసీ జేఏసీ సంఘాలు నిర్ణయించింది కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చేయూతనిస్తున్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి ని శాసనమండలికి పంపించాలని నిర్ణయించడం జరిగింది. తన విద్యా సంస్థలలో చాలామంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ఫీజుల రాయితీ లు ఇవ్వడం జరిగింది ప్రతి విద్యార్థి సంఘానికి ప్రతి కుల సంఘానికి ప్రతి రాజకీయ పార్టీకి సమావేశాలు సభలు లకు అనేక రకాలుగా మద్దతు ప్రకటిస్తూ, తెలంగాణ ఉద్యమంలో తన విద్యార్థులు తన కళాశాల బస్సులు అన్నింటిని సమకూర్చి ఉద్యమంలో ముందు వరుసలు ఉన్నారు ఎలాంటి మచ్చలేని నిస్వార్థ సేవ చేసే నాయకున్ని ఎన్నిక లాంచనమే అని తెలిసి రాజకీయ కుతంత్రాలు చేస్తూ కొంత మంది నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు వారందరికీ ఈ పత్రిక సమావేశం వేదికగా హెచ్చరిస్తున్నాం అందరికీ తగిన రీతిలో బుద్ధి చెప్తామని శాంతియుత వాతావరణంలో ఎన్నికలలో తాము చేసే పనులు తాము చేయబోయే పనులు చెప్పుకుంటూ పట్టభద్రులను ఓట్లు అడగాలి కానీ ఇలాంటి నీచ నికృష్ట ప్రచారాలకు పాల్పడదని మేము హెచ్చరిస్తున్నాం శాంతియుత వాతావరణం లో ఎన్నికలకు వెళ్లాలని రాజకీయ నాయకులకు పట్టబద్రులు ఎమ్మెల్సీలు పోటీ చేసే వాళ్లకు బీసీ జేఏసీ పక్షాన విన్నవిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ గౌడ్ , దేవరకొండ సంతోషి లక్ష్మి , గడమల్ల శ్రీనివాస్ , తిప్పర్తి స్వరాజ్ తోపాటు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అరట్టు ఉత్సవానికి సర్వం సిద్ధం

### -అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** అపర శబరిమలగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబ ఆరట్టు( రథోత్సవం) కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ స్వామి, రాజేంద్రప్రసాద్ స్వామి, ప్రతాప్ రెడ్డి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

అపర శబరిమలగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పంబ ఆరట్టు ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అయ్యప్ప స్వామి రథయాత్ర పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభమై కేరళ వాయిద్యాలు, కోలాట నృత్యాల మధ్య కొనసాగుతూ మోత్కుల గూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు అక్కడి నుండి రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా కొత్త మార్కెట్ సమీపం లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రథయాత్ర కొనసాగుతుందని, పురవీధులలో ఉన్న పట్టణ ప్రజలు తమ ఇంటికి వస్తున్న అయ్యప్ప స్వామిని స్వాధరంగా ఆహ్వానించి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆ స్వామి కృపకు పాత్రు లు కావాలని కోరారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల కోనేటిలో చక్రస్నానము తదుపరి నవవిధ అభిషేకములతో అయ్యప్పస్వామి ప్రత్యేకంగా పూజించి వందలా ది మంది భక్తుల నామస్మరణ మధ్య పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# రోజూ ఉదయాన్నే టమాటా సూప్‌ను తాగితే ఎన్ని లాభాలు తెలుసా..?

చలికాలం చాలా మంది సహజంగానే తమ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే వేసుకునే దుస్తులతోపాటు తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. ఇక ఆహారాల విషయానికి వస్తే వారు సూప్‌లను బాగా తాగుతుంటారు. సూప్‌లను చలికాలంలో తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. దీంతోపాటు శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే చలికాలంలోనే కాకుండా ఇతర ఏ సీజన్‌లో అయినా సరే టమాటా సూప్‌ను తాగితే మనకు అనేక లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా టమాటా సూప్‌ను రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు తీసుకుంటే మంచిది. దీంతో అనేక పోషకాలను పొందవచ్చని, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. టమాటా సూప్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు అంటున్నారు.



**ఇమ్యూనిటీ పవర్..** టమాటా సూప్‌లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఒక టమాటా ద్వారా మనకు సుమారుగా 7 గ్రాముల మేర కార్బొహైడ్రేట్లు, 2 గ్రాముల ఫైబర్, 1.6 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే టమాటాల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. దీంతోపాటు విటమిన్లు సి, కె, ఇ కూడా టమాటాల్లో సమృద్ధిగానే ఉంటాయి. అలాగే క్యాల్షియం, సెలీనియం, పొటాషియం అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇవన్నీ మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. మనకు రోగాలు రాకుండా చూస్తాయి. టమాటాలను ఉడకబెట్టడం వల్ల వాటిల్లో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ శాతం పెరుగుతుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి.

**గుండె ఆరోగ్యానికి..** టమాటాల్లో ఉండే లైకోపీన్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. టమాటా సూప్ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సంబంధించిన సమస్యలను తగ్గిస్తుంది. టమాటా సూప్‌ను తాగుతుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి, మృదువుగా ఉంటుంది. చలికాలంలో టమాటా సూప్‌ను తాగితే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం తేమగా ఉంటుంది.

# ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉసిరికాయలను తినకూడదు..!

అవని

ఉసిరికాయలను తినడం వల్ల మనకు ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. చలి కాలంలో ఉసిరికాయలు మనకు విరివిగా లభిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఉసిరి కాయ మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. ఉసిరికాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఉసిరికాయ వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అయితే ఉసిరికాయ వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీన్ని ఎవరు పడితే వారు తినకూడదు. ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉసిరికాయలు పడవు. దీంతో సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఉసిరికాయను అసలు తినకూడదు. మరి ఎవరు ఉసిరికాయని తినకూడదో ఇప్పుడు తెలుసుకుందామా.



**తీవ్రమైన అసిడిటీ ఉంటే..**
కొందరికి తీవ్రమైన అసిడిటీ సమస్య ఉంటుంది. పొట్ట ఉబ్బరంగా కడుపులో మంటగా ఉంటుంది. అయితే విటమిన్ సి ఎక్కువగా ఉన్నందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు ఉసిరికాయని తినకూడదు. తింటే ఇంకా ఎక్కువ ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఈ సమస్య ఉన్నవారు పరగడుపున ఉసిరికాయలను అసలు తీసుకోకూడదు. అలాగే జ్యూస్ కూడా తాగకూడదు. తీసుకుంటే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. అలాగే ఏదైనా సర్జరీకి ముందు లేదా తరువాత కూడా ఉసిరికాయలను తినకూడదు. అంతగా తినాలనిపిస్తే డాక్టర్ సలహా మేరకు తినడం ఉత్తమం.

**లో షుగర్ లెవల్స్..**
ఉసిరికాయలను తినడం వల్ల షుగర్ లెవెల్స్ బాగా తగ్గుతాయి కనుక లో షుగర్ లెవెల్స్ ఉన్నవారు వీటిని తినకూడదు. షుగర్ లెవెల్స్ పడిపోయే సమస్య ఉన్నవారు ఉసిరికాయలు తినకపోవడమే మంచిది. రక్త సంబంధిత వ్యాధులు ఉన్నవారు కూడా ఉసిరికాయలను తినకూడదు. రక్తాన్ని మరింత పలుచగా చేస్తాయి. కనుక వీరు డాక్టర్ సలహా మేరకు ఉసిరికాయని తీసుకోవడం మంచిది. చర్మం పొడిబారిపోయే సమస్య ఉన్నవారు కూడా ఉసిరికాయలను అతిగా తినకూడదు. తింటే చర్మం దురదగా మారడం, తీవ్రమైన చుండ్రు వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

**డాక్టర్ సలహా తీసుకుంటే మంచిది..**
కనుక వీరు ఉసిరికాయలను తినరాదు. ఇలా పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉసిరికాయలను తినకూడదు. చలికాలంలో ఉసిరికాయలు తినడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి కానీ పైన తెలిపిన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అసలు తినకూడదు. ఇక మిగిలిన ఎవరైనా వీటిని తినవచ్చు. ఉసిరికాయల్ని తినడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరగడమే కాదు కూడా జీర్ణవ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఆయుర్వేదంలో ఉసిరికాయలకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. త్రిఫలాల్లో ఉసిరికాయలు కూడా ఒకటి. వీటితో అనేక ఔషధాలను కూడా తయారు చేస్తారు.

## దగ్గు, జలుబు, గొంతు నొప్పితో బాధపడుతున్నారా..?

# ఇంట్లోనే ఇలా ట్రై చేసి చూడండి

సీజన్ మారుతున్నకొద్దీ అనేక అనారోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. ముఖ్యంగా చలికాలంలో దగ్గు, జలుబు, జ్వరం, గొంతునొప్పి వంటి సమస్యలు అధికంగా వేధిస్తాయి. మీరు విపరీతమైన అలసటకు గువుతారు. ఈ సీజన్‌లో మన ఇమ్యూనిటీ పవర్ కూడా తగ్గుతుంది కాబట్టి అవి అంత తొందరగా తగ్గవు. పైగా జలుబు, దగ్గు కారణంగా ఊపిరితిత్తుల్లో కఫం పేరుకుపోతుంది. దీనివల్ల ఏ పని మీద ఫోకస్ చేయలేం. ఎన్ని రకాల ఇంగ్లిష్ మందులు వాడినా తగ్గవు. దీర్ఘకాలం వేధిస్తూనే ఉంటాయి. అయితే, వంటింట్లో దొరికే కొన్ని వస్తువలతో దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి చాలా తొందరగా ఉపశమనం పొందొచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం..

**అల్లం..**
అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు ఊపిరితిత్తుల్లోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. కాబట్టి దగ్గు నివారణకు అల్లం దివ్యౌషధంగా పనిచేస్తుంది. అల్లం చిన్న ముక్కలుగా కట్ చేసి రోజూ ఒక గంట పాటు తినడం వల్ల కూడా దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలా తినలేకపోతే మనం రోజూ తాగే ఒక కప్పు టీలో కాస్త అల్లంను వేసుకున్నా మంచి ఫలితం ఉంటుంది.

**నిమ్మరసం..**
ఈ సీజన్‌లో వచ్చే అన్ని సమస్యలకు చెక్ పెడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు నిమ్మరసం తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని చెబుతున్నారు.

**తేనె..**
దగ్గుకు తేనె మంచి రెమెడీ అని చెప్పొచ్చు. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు ఉంటాయి. అలాగే నియాసిన్, రైబోఫ్లేవిన్ వంటి మూలకాలను కలిగి ఉంటుంది. ఇవి ఊపిరితిత్తుల్లోని కఫాన్ని తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గోరువెచ్చటి నీటిలో ఒక చెంచా తేనె కలిపి తాగడం ద్వారా దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. లేదంటే ఒక స్పూన్ తేనెలో కొన్ని చుక్కల అల్లం రసం లేదా నిమ్మరసం జోడించి తీసుకోవచ్చు.



**విటమిన్ సి**
నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు రావడం తగ్గుతాయి.

**పసుపు**
దగ్గు, జలుబు వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు తగ్గించడంలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీసెప్టిక్, యాంటీవైరల్ లక్షణాలు కఫాన్ని తగ్గిస్తాయి.

**ఉప్పు నీటితో నోటిని పుక్కిలించడం..**
ఉప్పు నీటితో నోటిని పుక్కిలించడం వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఇది గొంతు నొప్పి తీవ్రతను కూడా తగ్గిస్తుంది. అదేవిధంగా వేడి నీటితో ఆవిరిపట్టుకోవడం వల్ల ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల శ్వాస బాగా ఆడి ఉపశమనం లభిస్తుంది.

**సూప్‌లు..**
చలికాలం ఏదైనా వేడివేడిగా తాగాలనిపిస్తుంటుంది. అలాంటప్పుడు సూప్‌లను ఎక్కువగా తీసుకోవడం మంచిది. సూప్‌లు చలి తీవ్రతను తగ్గించి త్వరగా కోలుకునేలా చేస్తాయి. అవి మిమ్మల్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాదు మీ రోగనిరోధక వ్యవస్థను పెంచే అవసరమైన పోషకాలను పుష్కలంగా అందిస్తాయి. సూప్‌లతోపాటు వేడి పానీయాలను కూడా తీసుకోవడం మంచిది. వేడి పానీయాలు తాగడం వల్ల ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదండోయ్ గొంతు నొప్పి కూడా తగ్గుతుంది.

**బెల్లం..**
బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి కీలకమైనరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటితో పాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే శ్వాస సమస్యలను దూరం చేస్తాయి. పొడి దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

**తులసి -తమలపాకు**
తమలపాకులో కూడా యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి దగ్గును రాకుండా చేయడంలో సహాయపడతాయి. జలుబు, దగ్గు ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం పూట తులసి ఆకులను నమలాలి. అవసరమైతే తులసిని నీళ్లలో వేసి మరగించి కషాయంలా కూడా తీసుకోవచ్చు.

**వాము**
రాత్రిపూట పొడిదగ్గు తీవ్ర ఇబ్బంది పెడుతుంది. నిద్రపట్టకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కాబట్టి పడుకోవడానికి ముందు చిటికెడు వామును చేతిలో నలిపి.. దవడకు పెట్టుకుని కాసేపు చప్పరించాలి. దీనివల్ల దగ్గు అదుపులోకి వస్తుంది.

**దాల్చిన చెక్క..**
దాల్చిన చెక్కలో వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్‌ను ఎదుర్కొనే లక్షణం ఎక్కువగా ఉంటుంది. ఇవి జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దాల్చిన చెక్క పొడిలో తేనే కలిపి.. రోజుకు రెండు మూడుసార్లు చప్పరిస్తే మంచి ఫలితం ఉంటుంది.






NINADAM
MARKET

# ఆకాశ ఎయిర్‌కు డీజీసీఏ షాక్.. రూ.10 లక్షల ఫైన్..!

ప్రముఖ ప్రైవేట్ ఎయిర్ లైన్స్ 'ఆకాశ ఎయిర్'కు విమానయాన నియంత్రణ సంస్థ 'డీజీసీఏ' షాక్ ఇచ్చింది. గత సెప్టెంబర్‌లో బెంగళూరు విమానాశ్రయంలో కొందరు ప్రయాణికుల బోర్డింగ్‌కు పరిహారం ఇవ్వడంలో విఫలమైంది ఆకాశ ఎయిర్. అందుకు ఆకాశ ఎయిర్ యాజమాన్యానికి డీజీసీఏ రూ.10 లక్షల జరిమాన విధించింది. కొన్ని నిబంధనలను ఉల్లంఘిస్తుందన్న ఆరోపణలపై ఆకాశ ఎయిర్ మీద డీజీసీఏ నిఘా పెట్టింది. పైలట్ల శిక్షణలో నిబంధనలు పాటించడం లేదని డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారం అని ఆకాశ ఎయిర్ తెలిపింది. గత సెప్టెంబర్ ఆరో తేదీన బెంగళూర్ నుంచి పుణె వెళ్లేందుకు ఏడుగురు ప్రయాణికులు టికెట్ బుక్ చేసుకున్నారు. అయితే అదే రోజు విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో విమాన సర్వీసు మార్చారు. దరిమిలా ఏడుగురు ప్రయాణికులకు బోర్డింగ్ నిరాకరించింది ఆకాశ ఎయిర్. దీంతో సదరు ప్రయాణికులు ఇండిగో విమానంలో షెడ్యూల్డ్ టైం కంటే గంటన్నరకు పైగా ఆలస్యంగా అంటే రాత్రి 10.40 గంటలకు పుణెకు చేరుకున్నారు. ఈ విషయమై డీజీసీఏ ప్రమాణాలకు అనుగుణంగా సదరు ప్రయాణికులకు పరిహారం చెల్లించలేదని సమాచారం. దీనిపై డీజీసీఏ నోటీసుకు స్పందించిన ఆకాశ ఎయిర్.. సదరు ప్రయాణికులకు బోర్డింగ్ నిరాకరించడాన్ని సమర్థించుకున్నది. సంబంధిత ప్రయాణికులకు పరిహారం చెల్లించాలని ఈ నెల 23న ఆకాశ ఎయిర్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రయాణికులకు పరిహారం చెల్లించనందుకు ఆకాశ ఎయిర్ మీద రూ.10 లక్షల ఫైన్ విధిస్తూ డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది.




# అమ్మకాల ఒత్తిడితో మళ్లీ నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రూపాయి పతనంతో పాటు అమ్మకాల ఒత్తిడితో సూచీలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మెటల్, పీఎస్‌యూలో అమ్మకాలు కనిపించాయి. అదే సమయంలో చివరి సెషన్‌లో సూచీలు అమ్మకాలతో పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,877.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 78,397.79కి తగ్గింది. చివరకు 67.30 పాయింట్ల నష్టంతో 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్లు తగ్గి.. 23,727.65 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,907 షేర్లు లాభాల్లో సాగగా.. మరో 1,926 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ నష్టాల్లో కొనసాగాయి. టాటా మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో కొనసాగాయి. సెక్టార్లలో ఆటో, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ రంగాల షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఐటీ, మీడియా, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్‌లలో భారీగా అమ్మకాలు కనిపించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది. ఇక క్రిస్మస్ సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. గురువారం మళ్లీ యథావిధిగా కొనసాగనున్నాయి.

# ఫొటో తీసుకోండి.. ఓలా స్కూటర్ గెలుచుకోండి..!



దేశంలోని ఎలక్ట్రిక్ మార్కెట్ లో ఓలా కంపెనీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సంస్థ విడుదల చేసిన వాహనాలు ప్రజల ఆదరణ పొందాయి. మొదట రైడ్ షేరింగ్ వ్యాపారాన్ని మొదలు పెట్టిన ఓలా.. క్రమంగా టూ వీలర్ తయారుచేసే స్థాయికి ఎదిగింది. అయితే ఇటీవల కొన్ని సమస్యలు ఈ కంపెనీని చుట్టుముట్టాయి. వాటిని అధిగమించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. ఓలా ఎస్ 1 ప్రో సోనా పేరుతో కొత్త స్కూటర్ ను పరిచయం చేసింది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారాన్ని దీనిలోని కొన్ని భాగాలకు ఉపయోగించారు. అలాగే ఖాతాదారులకు కోసం ప్రత్యేక కాంటెస్ట్ నిర్వహిస్తున్నారు. దీనిలో విజేతకు ఉచితంగా కొత్త స్కూటర్ ను అందజేస్తారు. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ సీఈవో భవీష్ అగర్వాల్ ఇటీవల సోషల్ మీడియా ఎక్స్ లో కొత్త స్కూటర్ టీజర్ ను విడుదల చేశారు. ఈ స్కూటర్ సరికొత్త లుక్ తో ఎంతో ఆకట్టుకుంటోంది. పెర్ల్ వైట్, గోల్డ్ కలర్స్ తో డ్యూయల్ టోన్ థీమ్ తో స్పెషల్ గా కనిపిస్తోంది. వెనుక ఫుట్ పెగ్ లు, సైడ్ స్టాండ్లు, గ్రాబ్ రైల్, బ్రేక్ లివర్లు, ఓఆర్వీఎం లపై బంగారు పూతలను వేశారు. ఈ స్కూటర్ ను డిసెంబర్ 25న విడుదల చేయనున్నారు. ఈ తర్వాత నుంచి కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. క్రిస్మస్ సందర్భంగా ఓలా ఎస్1 ప్రో సోనా స్కూటర్ ను ఘనంగా విడుదల చేయనున్నారు. అదే రోజు ఈ కంపెనీ తన సర్వీస్ నెట్ వర్క్ ను దేశంలోని 400 అవుట్ లెట్లకు విస్తరించనుంది. ఓలా విడుదల చేయనున్న కొత్త స్కూటర్ లో అనేక ప్రత్యేతకలు ఉన్నాయి. హ్యాండిల్ బార్ కౌల్ పైభాగం, ఓఆర్ వీఎంలు, ఫ్రంట్ ఫెండర్, సైడ్ బాడీ ప్యానెల్ లోని దిగువ విభాగాలు గోల్డ్ కలర్ లో ఆకట్టుకుంటున్నాయి. వెనుక స్వింగ్ ఆర్మ్, ముందు ఉండే టెలిస్కోపిక్ ఫోర్కుల కింద భాగాలు కూడా అదే రంగులో ఉన్నాయి. ముందు, వెనుక అల్లాయ్ వీల్స్ ను కూడా గోల్డ్ కలర్ తో తీర్చిదిద్దారు. దీనిలో ప్రత్యేక మైన ఫీచర్లతో మూవ్ ఓఎస్ సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేశారు. కొత్త స్కూటర్ విడుదల సందర్భంగా ఓలా కంపెనీ ప్రత్యేకమైన ఆఫర్ ను తీసుకువచ్చింది. దానికి ఓలా సోనా కాంటెస్ట్ అనే పేరు పెట్టింది. దీనిలో గెలిచిన వారు స్కూటర్ ను ఉచితంగా పొందవచ్చు. ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. దీనిలో పాల్గొనే వారు ఓలా ఎస్ 1 ప్రో తో రీల్ చేసి పోస్ట్ చేయాలి. లేకపోతే ఓలా ఎలక్ట్రిక్ స్టోర్ బయట ఒక ఫొటో లేదా సెల్ఫీ తీసుకోవాలి. దాన్ని చఓలాసోనా కాంటెస్ట్ అనే హ్యాష్ ట్యాగ్ తో ఏఓలా ఎలక్ట్రిక్ ను ట్యాగ్ చేయాలి. ఇలా చేసిన వారందరూ ఈ కాంటెస్ట్ లో పాల్గొన్నట్టు నిర్ధారిస్తారు. ఓలా కంపెనీ డిసెంబర్ 25న వీరిలో ఒక విజేతను ప్రకటిస్తుంది. వారికి ఉచితంగా సోనా స్పెషల్ ఎడిషన్ స్కూటర్ ను అందిస్తుంది. సోనా కాంటెస్ట్ కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు సమీపంలోని ఓలా షోరూమ్ ను కస్టమర్లు సందర్శించవచ్చు.

## యూఏఎన్ నంబర్ యాక్టివేషన్ చేశారా..?

# జనవరి 15 వరకే అవకాశం

దేశంలోని ఉద్యోగుల సంక్షేమం కోసం, యువతకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వారికి అండగా నిలుస్తోంది. దీనిలో భాగంగా 2024లో ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకాన్ని తీసుకువచ్చింది. దీనినే ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం అని కూడా పిలుస్తారు. ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చడం ఈపీఎఫ్ఓ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం ఉద్యోగులు తమ యూఏఎన్ నంబర్ ను యాక్టివేట్ చేసుకోవడం, బ్యాంకు ఖాతాను ఆధార్ నంబర్ తో లింక్ చేసుకోవడం తప్పనిసరి. ఈ పనులు చేయడానికి గడువును వచ్చే ఏడాది జనవరి 15 వరకూ పొడిగించారు. ప్రతి ఉద్యోగికి ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఉంటుంది. దీన్నే పీఎఫ్ ఖాతా అని పిలుస్తారు. ఉద్యోగి జీతంలోని కొంత మొత్తం ప్రతినెలా దీనిలో జమ అవుతుంది. దానికి సమానమైన మొత్తాన్ని యజమాని కూడా జమ చేస్తాడు. ఉద్యోగి రిటైర్మెంట్ అనంతరం పెద్ద మొత్తంలో డబ్బు పొందే అవకాశం ఉంటుంది. అలాగే ప్రతి నెలా పింఛన్ రూపంలో డబ్బులు అందజేస్తారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ వో) నిర్వహణలో పీఎఫ్ ఖాతాలు కొనసాగుతాయి.




ప్రతి పీఎఫ్ ఖాతాదారుడికి యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) ఉంటుంది. దీని ద్వారా ఖాతా లావాదేవీలు పారదర్శకంగా జరుగుతాయి. కాబట్టి ఈ నంబర్ ను ఖాతాదారులందరూ తప్పనిసరిగా యాక్టివేట్ చేసుకోవాలి. ఆన్ లైన్ లో పీఎఫ్ ను ఉపసంహరించుకోవడం, బ్యాలెన్స్ ను తనిఖీ చేయడం తదితర వాటిని చేయడానికి యూఏఎన్ నంబర్ చాలా కీలకంగా ఉంటుంది. ఈపీఎఫ్ వో నుంచి ప్రతి నెలా పీఎఫ్ ఖాతాదారుడి ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. దానికోసం అతడి బ్యాంకు ఖాతాను ఆధార్ నంబర్ తో తప్పనిసరిగా లింక్ చేసుకోవాలి. ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలన్నీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ (డీబీటీ) స్కీమ్ ద్వారా జరుగుతున్నాయి. దాని ప్రయోజనాలు పొందాలంటే తప్పనిసరిగా బ్యాంకు ఖాతాను ఆధార్ నంబర్ తో లింక్ చేయడం తప్పనిసరి. తద్వారా ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమ అవుతాయి. ఈఎల్ఐ పథకంలో భాగంగా మొదటి సారి ఉద్యోగులు స్కీమ్ ఏ కింద వేతన రాయితీలు పొందుతారు. బీ, సీ స్కీముల ద్వారా కొత్త ఉద్యోగుల నియామకానికి యజమానులను ప్రోత్సహం అందిస్తారు. దీని ద్వారా పరోక్షంగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే 2 మిలియన్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం, పది మిలియన్ల యువకులకు ఇంటర్న్ షిప్ అందించడం తదితర కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం పథకం ప్రయోజనాలను పొందటానికి ఉద్యోగులు తప్పనిసరిగా యూఏఎన్ నంబర్ ను యాక్టివేట్ చేసుకోవాలి, అలాగే బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ ను అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ఈ పథకం ప్రయోజనాలను నేరుగా పొందే అవకాశం ఉంటుంది. దీని కోసమే జనవరి 15వ తేదీ వరకూ గడువు కల్పించారు. గతంలో విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం డిసెంబర్ 15తో ఈ గడువు ముగిసిపోయింది. దీంతో మరో నెల రోజులు పొడిగిస్తు ఉత్తర్వులు విడుదలయ్యాయి.

## సి.ఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు కరీంనగర్ విద్యార్థుల ఎంపిక

### -అభినందించిన ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్



**సుల్తానాబాద్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** సి.ఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు కరీంనగర్ బా లురు 3 విద్యార్థుల ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పో రండ్లచంద్ర మోహన్ తెలియ జేశారు. సుల్తానాబా ద్ మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులోని మైనా రిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 విద్యా ర్థులు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటి ల్లో వివిధ క్రీడల్లో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా రని అన్నారు. కబడ్డీ విభాగంలో ఎండి. జక్రియ, ఎండి గౌస్, అట్యపట్యా విభాగంలో ఎండి. సలీం, ఎం. సుశాంత్, ఖోఖో విభాగంలోఎండి.సజీద్ వి ద్యార్థులు ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమో హన్ విద్యార్థులను, పి.ఐ.టి మమతను అభినందించా రు. కరీంనగర్ బాలురు 3 గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆటల లో చక్కని శిక్షణ అందించి పిల్లల సమగ్ర అభివృ ద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కు మార్,మైనారిటీ గురుకులాల సమన్వయ అధికా రి కె. సురేష్, ప్రిన్సిపాల్ పోరాండ్ల చంద్రమోహన్ ని,ఉపాధ్యాయులను,విద్యార్థులను అభినందిం చారు.

## ఉత్సాహంగా ఉమ్మడి జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు



**సుల్తానాబాద్, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి పెద్దపల్లి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్య దర్శి కొమరాజు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం పోటీలలో ఎంపికైన క్రీ డాకారులు హైదరాబాద్ లో ఈ నెల 27 నుండి జ రిగే 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ రోడ్ రేస్ లో పాల్గొంటారని తెలిపినారు.ఈ సందర్భంగా ఉ మ్మడి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడా కారులకు జూనియ ర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సి పా ల్ శ్రీధర్, పీడీ అంతటి శంకరయ్య పథకాలు అంద జేశారు.ఈపోటీలలోపీడీ రమేష్,సునీల్,వ్యాయ మ ఉపాధ్యాయులు అజయ్, అజ్జుపాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్ర మంలో ఐపీ ఎస్ అధినేతలు కృష్ణప్రి య, సంజీవ్ కుమార్ మా ట్లాడుతూ, క్రిస్మస్ అనేది ఏసుక్రీస్తు జననాన్ని స్మ రించుకునే పండగనిఅన్నారు.జీసస్ అంటే శాంతి, సహనానికి ప్రతీకని, ప్రతి ఒక్కరూ శాంతి, సహనం అలవర్చుకుంటే వ్యక్తిగత అభివృద్ధి తో పాటు సా మాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అన్నా రు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన నృ త్యాలు, క్రిస్మస్ ట్రీ, విద్యార్థుల ఏసు క్రీస్తు, శాంతా క్లాస్ వేషధారణ అందర్నీ అలరించాయి. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

### -ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** మానవవాళికి ప్రేమ శాంతి మార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని అతడి అనుగ్ర హం అందరిపైనా ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. స్థానిక గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరి గింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు.క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో కుమారస్వామి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## పాస్టర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**మంథని టౌన్ డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** మంథని మండలంలోని పాస్ట ర్లకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని నిత్యావసర వస్తువు లు పంపిణీ చేశారు. మంగళ వారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో అనుగ్రహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రేమను చూపుతూ ఇతరులకు సహాయం చేసేవారీగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని, పాస్టర్లు సమాజంలో శాంతి స్థాపనకు ప్రార్థనలు చేయాలనీ కోరారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు.ఈసందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు,ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్ధన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, పాస్టర్లు బిజీమెన్, సత్కీర్తి, మార్క్, సమూయేలు, అజ్మీరా దయరాజు, రాజేష్ సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మన మతాన్ని పూజిద్దాం.. పర మతాన్ని గౌరవిద్దాం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** మన మతం లాగే ఇతర మతాలను కూడా గౌరవించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ నియోజక వర్గం ఎస్ఎమ్ గార్డెన్ లో మంగళవారం జరిగిన క్రిస్మస్ ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ జనులకు శాంతి, సమాధానం కలగజేస్తుందన్నారు. ప్రజలను పాప విముక్తులను చేయడానికి క్రీస్తు ఈ లోకంలో జన్మించారని ఆమె అన్నారు. ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లడుతూ పెద్దల మాట చద్ది మూట అనట్టు యేసు క్రీస్తు నాటి కాలంలో ఎన్నో ఆధ్యాత్మిక బోధనలు కార్యక్రమాలు చేశారన్నారు. అలాగే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, రోగం తో బాధపడే వారిని స్వస్థపరచడం, పరామర్శించడం, ఆకలితో అలమటించే వాళ్ళ కడుపు నింపడం లాంటి ఆధ్యాత్మిక సేవలను క్రీస్తు ప్రభువు అందించారన్నారు. పి ఎస్ సి ఎస్ ఛైర్మెన్ అలి భాయ్ జక్కన్న, పాస్టర్ పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్
- నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా
- నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి
- బిజెపి, టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.
- బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికిన అంబాల గ్రామవాసులు



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఫలాలను ఇంటింటికి చేర వేసేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి టీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ లో చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. పలికారు. అనంతరం వొడితల ప్రణవ్ సమక్షంలో, కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్,మాజీ సర్పంచ్ కెత్తె రవి, మార్కెట్ డైరెక్టర్ కెత్తె విజేందర్ ఆధ్వర్యంలో మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. ఏడాది కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, చేసేదే చెప్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా సంక్షేమ పథకాలను కూడా అతి త్వరలోనే అందజేస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, తాటిపాముల రాములు కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, వంశీ, యుగేందర్, మౌటం కుమారస్వామి, బండారి కనకమల్లు సీనియర్ నాయకుల మామిడాల సమ్మయ్య, బోయిన విజయ్, బోయిని శివ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎంబడి తేజ వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ షాను కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలి



**పెద్దపల్లి, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** అంబేద్కర్ పై కేంద్ర మంత్రి చేసిన అనుచిత వాఖ్యాలను ఉపసంహ రించు కోవాలని,తక్షణమే అమిత్ షా ను మంత్రి మండలి నుండి తొలగించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశిక్రిష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం పెద్దపల్లి అతిథి గృహంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాజ్యసభ సాక్షిగా కేంద్రమంత్రి బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని,75 ఏళ్ల క్రితం భారత రాజ్యాంగాన్ని రచించారని గుర్తుచేశారు.దేశంలోని ప్రజలందరూ ఆ రాజ్యాంగం ప్రకారమే నడుస్తున్నారని అన్నారు.అన్ని కులాలు కలిసి ఉండడమే రాజ్యాంగ గొప్ప తనమన్నారు.కర్ణాటక ఎంపీ బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగానే చెప్పారని తెలిపారు.అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎంపి లందరూ అమిత్ షా ను పార్లమెంట్ లో నిలదేశారని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, తక్షణమే పదవికి రాజీనామా చేసి అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కాక వర్ధంతి నిర్లక్ష్యం..

పెద్దపల్లి కలెక్టర్ కుల వివక్ష ఎలా..

కేంద్ర మాజీ మంత్రి,దివంగత మహానేత కాక వెంకటస్వామి కి కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ పెద్దపల్లి ప్రజలతోనే ఉన్న అనుబంధం గొప్పదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశిక్రిష్ణ అన్నారు.కాంగ్రెస్ పార్టీ లోనే క్రియాశీలకంగా ఉంటూ వేలమంది పేదలకు గుడిసెలు,తాగు నీరు,ఎంతో కృషిచేశారు.అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతం చేశారని,అలాంటి కాక వర్ధంతి ని పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించక పోవడం బాధాకరమన్నారు.పెద్దపల్లి కలెక్టర్ కుల వివక్ష తో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ ఈ ర్ల స్వరూప, భూషణవెన రమేశ్ గౌడ్,వునుకొండ శ్రీధర్,కనుకరాజు,సజ్జాద్,బండారి సునిల్ గౌడ్,గంగుల సంతోష్,కీర్తి రాజయ్య తది తరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ ముందుగా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం డిసెంబరు 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ 5 వ ప్రధానమంత్రి భారతదేశపు రైతుల విజేత గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటారని పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని తెలిపారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతులకు అనుకూలంగా అనేక విధానాలను ప్రవేశపెట్టి దేశంలోనే రైతు సమాజం ఉన్నతికి కృషి చేశారని,అతను భారతీయ వ్యవసాయ రంగాన్ని ఉన్నతీకరించాని, రైతుల ప్రయోజనాలకు గొప్పగా తోడ్పడ్డారని అతని సేవలను కొనియాడారు. నారాయణ పాఠశాల ఏవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో రైతులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ శ్రేయస్సుకు రైతులు పునాది అన్నారు. రైతులను ప్రతి ఒక్కరూ గౌరవంగా చూడాలన్నారు. రైతుల శ్రమ దేశాన్ని పోషిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెడు తుందన్నారు.ఇది ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టు కోవాలన్నారు. అన్నం పెట్టే రైతన్న లేకపోతే ఆకలి తీరదన్నారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి తేనే మన కడుపు నిండుతుందని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టడం ఈ ప్రాంత యువత చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. రజిని తో పాటుగా, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, పిఈటి నాగరాజు తో పాటుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రిస్టియన్ మత అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** క్రిస్టియన్ మత అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.మంగళవారం పట్టణ కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని.క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు.పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న చర్చిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటామని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు,ఫాస్టర్స్,క్రైస్తవ సోదర సోదరీమణులు,పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలకు ముస్తాబైన చర్చీలు



**మంథని టౌన్ డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న అంగరంగ వైభవంగా క్రైస్తవ సోదరులు జరుపుకునే క్రిస్మస్ పండుగకు మంథని పట్టణంలోని చర్చిలన్నీ రంగు రంగుల వెలుతురుతో ముస్తాబు చేశారు. క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే ఏసుక్రీస్తు జన్మించి దాదాపు రెండువేల సంవత్స రాలు దాటిన ఆయనను కరుణామయునిగా, దయామయు నిగా క్రైస్తవుల ఆరాధనలుమార్మోగనున్నాయి. డిసెంబర్ మొదటివారం నుంచి క్రైస్తవుల గృహాలలో, చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది. మంథని నియోజకవర్గ కేంద్రంలోని సీయోను చర్చి, ఆర్.సి.ఎం, బేతేలు ప్రార్ధన మందిరం, హెబ్రోన్ చర్చి, గ్లోరియన్ ప్రార్థన మందిరం చర్చీలతో పాటు ఆయా మండలాల్లోని చర్చీలను విద్యుత్ దీపాలతో అలంక రించారు. క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టు కుంటున్నాయి. క్రైస్తవులు ప్రతి ఇంటి పైన నక్షత్రం గుర్తును పోలిన స్టార్లను క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు. పలు చర్చిలలో 24న అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలునిర్వహిస్తారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా చర్చిలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేసి పండుగను వైభవంగాజరుపుకోనున్నారు. ఈ వేడుకలు చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలను దరించుకొని ఏసుక్రీస్తు హల్లెలూ యా అంటూ ప్రార్థనలు చేస్తూ పండగ వాతావరణాన్ని సందడి చేస్తారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని పేర్కొంటూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం సంతోషంగా ఉందని. క్రైస్తవుల ఆరాధ్యుడు ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపైన ఉండాలని ఆయన ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా హిందూ ,ముస్లిం, క్రైస్తవుల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయా సామాజిక వర్గాల లోని పేదలకు అవసరమైన సహాయం అందిస్తూ ప్రతి కుటుంబంలో పండగ వాతావరణం కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గం లోని అన్ని చర్చిలలో క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడానికిఅన్నిఏర్పాట్లుచేసుకున్నామని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ తెలిపారు.




## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### -బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్



**పెద్దపల్లి,డిసెంబర్24(నినాదం న్యూస్):** బూత్ స్థాయిలో భ్యారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్ పిలుపునిచ్చారు.మంగళవారం వివిధ బూతులకు సంబంధించి అధ్యక్షుల నియామకం చేశారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ,సంస్థాగత పర్వం-2024 కార్యక్రమంలో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు.అనంతరం బూత్ కమిటీలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.సుభాష్ నగర్ 60వ బూత్ అధ్యక్షుడిగా సిందే శివసాయి,ప్రధాన కార్యదర్శిగా బొద్దుపల్లి శ్రీనాథ్, 61వ బూత్ అధ్యక్షునిగా సొల్లూరి మణికంఠ,కార్యదర్శిగా గాండ్ల ఆంజనేయులు, 62వ బూతు అధ్యక్షునిగా బొద్దుపల్లి బాలాజి, కార్యదర్శిగా వేణుగోపాల్,63వ బూత్ అధ్యక్షునిగా పంపాటి శ్రీకాంత్, కార్యదర్శిగా ఉనుకొండ మహేష్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు,పట్టణ ఇంచార్జ్ ఈర్ల శంకర్,ఎర్రోళ్ల శ్రీకాంత్,కరుణాకర్, సాగర్,అంజి,హరీష్,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చీలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24(నినాదం న్యూస్) :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ గ్రామాలలో క్రైస్తవ సోదరుల చర్చీలు రంగులు, విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి ఆయా చర్చీల ఫాదర్లు, కమిటీ సభ్యులు, పాస్టర్లు చర్చీలను రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గత 15 రోజులుగా క్రైస్తవ సోదరులు ఇళ్లకు వెళ్లి గానాలు, నృత్యాలతో క్రీస్తు జనన సమాచారం అందించారు. పశువుల పాకలో క్రీస్తు జన్మించిన దృశ్యాన్ని స్మరణ చేసుకుంటూ వివిధ చర్చిలలో, గ్రామాలలో, ఇళ్లలో పశువుల పాకలను తయారు చేశారు. చర్చీలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లాలోని క్యాథలిక్ చర్చిలలో మంగళవారం అర్ధరాత్రి క్రీస్తు జననాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. క్రిస్మస్ చెట్టు ఏర్పాటుచేసి క్రిస్మస్ తాత ద్వారా బహుమతులను అందజేయనున్నారు. 15 రోజుల క్రితం ప్రారంభమైన క్రిస్మస్ కేరోల్స్ సందడి నేటితో ముగియనుంది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు



**ధర్మారం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్)** మేడారం గ్రామంలో ఈ రోజు సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా 45 లక్షల వ్యయంతో గొల్లవాడ నుండి గోపాలరావు పెట్ వరకు మంజూరు అయినా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనీ 44,38,500 లక్షల రూపాయల విలువ గల 150 చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి మేడారం గ్రామానికి సోలార్ ప్రజక్ట్ ను కూడా మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగిందని,దానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో కూడా గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదవారికి ఇళ్లను పంపిణీ చేస్తామని,గత ప్రభుత్వం పదకొండున్నర శాతం వడ్డీతో అప్పులను తీసుకొచ్చి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మాకు అప్పగించినప్పటికి వాటిని తీరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,ధర్మపురి వద్ద గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఎస్ టి పి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు.

# కొత్తకొండ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






**భీమదేవరపల్లి డిసెంబర్ 24(నినాదం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జనవరిలో నిర్వహించే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లపై మంగళవారం ఆలయ ఈవో కిషన్ రావు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా వీరభద్ర స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో జాతరకు చేపట్టిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఖాజీపేట్ ఏసిపి తిరుమల్ మాట్లాడుతూ జాతరలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, పార్కింగ్, డ్రోన్ కెమెరాలతో నిత్యం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. జాతరలో నెలకొల్పే వేలం దుకాణదారుల అడ్రస్, వివరా లు తెలియజేయాలని అన్నారు. విఐపి పాసులు, అభిషేకం టికెట్ల లో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ శిరీష్ మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ఏరియా వైజ్ ఇస్తామని, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తామని అన్నారు. ఆలయ పరిసరాల్లో, ఆలయం లోపల, వెలుపల జనరేటర్ లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. విద్యుత్ నిలుపుదల లేకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభాను మాట్లాడుతూ జాతరకు వివిధ డిపోల నుండి 40 బస్సులను,60 ట్రిపుల్ గా నడుపనున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సుల సంఖ్యను పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బస్ స్టాఫ్ లలో మహిళలకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను కోరారు. జాతరకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని అన్నారు. ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు మాట్లాడుతూ కొత్త కొండకు చేరుకునే వివిధ రహదారులకు ప్యాచ్ వర్క్ లు పూర్తి చేశామని, ఆలయానికి చేరుకునే ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య మాట్లాడుతూ జాతరలో సరిపడ వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, ఆక్సిజన్ సిలిండర్లను, 108 వాహనాలను అత్యవసరంగా ఉంచుతామన్నారు. ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, జనరల్ సర్జన్, మెడికల్ ఆఫీసర్లను, స్టాఫ్ నర్స్ లను, ఆశా కార్యకర్తలను భక్తులకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. డిపిఓ లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడా పారిశుధ్యం లోపించకుండా జాతర పరిసర ప్రాంతాలను మూడు జోన్లుగా, 9 క్లస్టర్లుగా విభజించినట్లు చెప్పారు. ఒక్కో జోన్ ఒక ఎంపీడీవో, ఒక్కో క్లస్టర్ కు ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. చెత్త సేకరించడానికి పది ట్రాక్టర్లు, 4 వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి మాట్లాడుతూ బోర్ లు, బావుల నుండి నీటిని ట్యాంకుల్లో నిలువ చేసి భక్తులకు అందిస్తామని, జాతరలో త్రాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారిని మాలతి మాట్లాడుతూ జాతరకు ఎక్కువగా ఎడ్లబండ్లపై వస్తారని, పశు వులకు వైద్యం చేసేందుకు వారి సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ పారిశుధ్య పరంగా జాతరలో సేవ చేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు రాలేదని, నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తే ఉత్సాహంగా జాతరలో పనులు చేపడతామని అన్నారు. ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయంలో అధికారులకు విఐపి దర్శనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్థానిక హరిత హోటల్లో విఐపి గదులను కేటాయించాలని కోరారు. చివరగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అధికారు లందరూ మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తించాలని, పాసుల జారీ విషయంలో ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరకు నిధులు సరిపడా లేకుంటే, తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతర పరిసరా ల్లో ఉండే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# టూరిజం హబ్‌గా ములుగు జిల్లా : మంత్రి సీతక్క




**మంగపేట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా టూరిజం హబ్ గా మారనుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నివాస గృహాన్ని మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా ములుగు జిల్లాలో టూరిజంను అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తాడ్వాయి మండలంలోని మొండ్యాల తోగు సమీపంలోనీ బ్లాక్ బెర్రీ దీవి పర్యాటకులను ఆకర్షించేలా ఉందన్నారు. ఇప్పటికే ములుగు జిల్లాలో లక్నవరం సరస్సు, రామప్ప, బొగత జలపాతం, ఆదివాసులు జాతర మేడారం, హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలాంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా ములుగు జిల్లా టూరిజం హబ్ గా ఉండటం గర్వకారణమని అన్నారు. ప్లాస్టిక్ నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలో పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా సంకల్పంతో జిల్లా కలెక్టర్, డిఎఫ్ఓ, ఇతర శాఖల అధికారులు పని చేస్తున్నారని, వారికి అభినందనలు తెలిపారు. ములుగు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాధ్యత మన అందరిపైనా ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఎఫ్ ప్రభాకర్ రావు (ఐ.ఎఫ్.ఎస్ ), డి.ఎఫ్.ఓ రాహూల్ కిషన్ జాదవ్, మంగపేట ఇంచార్జ్ ఎఫ్ ఆర్ ఓ అశోక్, డీ.ఆర్ఓలు కోటేశ్వర రావు, అరుణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పాలన



**మంగపేట, డిసెంబర్24 (నినాదం న్యూస్) :** సీయం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పాలన అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. మంగపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ ( ముఖ్యమంత్రి సహాయ నిధి ) చెక్కులను మంగళవారం మంగపేట మండల కేంద్రంలో లబ్దిదారులకు మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) అందచేశారు. ఈ సందర్భంగా దనసరి అనసూయ ( సీతక్క ) మాట్లాడుతూ సీయం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కుటుంబానికి సీయం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేలా చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మంగపేట అధ్యక్షులు మైల జయరాంరెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, డివిజన్, మండల , గ్రామ స్థాయి నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మంగపేట అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఆక రాధాకృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, టీవీ.హిదాయతుల్లా , ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, డైరెక్టర్ కోడం బాలకృష్ణ, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మురుకుట్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలను కేటగిరి వైజ్‌గా డివైడ్ చేయాలి

- ప్రైవేట్ పాఠశాలలు డీఆర్సీ డిస్ట్రిక్ట్ రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి రాకూడదు
- టీసీ లేదా ఎన్ఓసీ లేకుండా అడ్మిషన్ తీసుకోకూడదు
- ట్రస్మా చీఫ్ అడ్వైజర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్) :** మంగళవారం నాడు విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఫీజు రెగ్యులేషన్ గురించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు సమావేశం నిర్వహించింది.విద్యా కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన అంశాలు 50వేల లోపు ఫీజులు ఉన్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు డిఆర్సి డిస్ట్రిక్ట్ రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి రాకూడదు అని తెలియజేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలను కేటగిరి వైజ్ గా డివైడ్ చేయాలని కోరడం జరిగింది టీసి లేదా ఎన్ఓసి లేకుండా అడ్మిషన్ తీసుకోకూడదని అలాగే యుడైస్ ప్లస్ లో విద్యార్థిని తొలగించే అధికారం మండలా లేదా జిల్లా అధికారులకు కాకుండా స్టేట్ అధికారికి మాత్రమే ఉండే విధంగా చూడాలని కోరడం జరిగింది.

నోటీస్ బోర్డ్ లో పొందుపరిచిన ఫీజులు కలెక్షన్ చేసుకునే విధంగా రైట్ టు ఫీస్ కలెక్షన్ తీసుకురావాల్సిందిగా కోరడం జరిగింది అలాగే ప్రతి సంవత్సరం 15% ఫీజు పెంచుకునే అవకాశం కలిగించాలి ఈ సమావేశానికి ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి, యాదగిరి కన్వీనర్ రమణారావు, స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు.

నినాదం సినిమా

# నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

## రోమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ



తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హోటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్దిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్.పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?



# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడి అరెస్టు


పుష్ప–2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలు సాగిన ఈ విచారణ ముగిసినట్లు తెలుస్తుంది. అలాగే విచారణ అనంతరం సంధ్య థియేటర్ ఘటనపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడైన ఆంటోనీ బౌన్సర్లకి ఆర్గనైజర్‌గా పనిచేస్తాడని సమాచారం.

# ప్రేక్షకుల ముందుకు మాక్స్‌తో రాబోతున్న కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన




ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్. విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

# మోహన్‌బాబు దుబాయ్ వెళ్లింది నిజమేనా..?



మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్లు నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడింది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరఫు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.




# మరోసారి కెమెరాకు చిక్కిన విజయదేవరకొండ, రష్మిక

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ–రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.

# చిత్రపరిశ్రమకు చంద్రబాబు చర్యలు తీసుకోవాలి

- ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి



తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఏపీలోనూ అమలు చేయాలని ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటనను విడుదల చేశారు. పుష్ప –2 సినిమా విడుదల సందర్భంగా సంధ్యా థియేటర్‌లో జరిగిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోల రద్దు, టికెట్ల ధరల పెంపు ఉండబోదని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ స్వాగతించినట్లుగానే ఏపీ కూడా స్వాగతిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సగటు ప్రేక్షకులు, పరిశ్రమను నమ్ముకున్న ఎందరో సంతోషాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. టికెట్ల ధరలను పెంచడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు రావడం తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకని చలనచిత్ర పరిశ్రమ ఉనికిని కాపాడాలని కోఆరు. సినిమా అనే వినోదాన్ని సగటు ధరలను చెల్లించి చూసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి సినిమాకు ధరలు పెంచే విధానానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధ చెందేలా మార్గదర్శకాలు నిర్దేశించటానికి నిపుణుల కమిటీని నియమించి నిర్ణయాలని తీసుకోవాలని ప్రకటనలో కోరారు.